శ్రీరస్తు.

ప్రహ్లాదనాటకము.

ఆనందభైరవిరాగము.

ఇష్టదేవతాప్రార్థన.

ఉ॥ శ్రీకరమూర్తివై సకలజీవులపాలన సేయు మాధవా। నీకథలుగ్గడించుటకు నిశ్చలచిత్తుడనై రచింతును। శ్లోకవిశేషయుక్తజన శోభితవాక్కులు మాకు నొసంగి ప్రోవుమర నాయకి శ్రీగరుడాచలేశ్వరా॥

దరువు-నాటరాగం- జంపెతాళము.

జయశ్రీరమాలోల జయభవ్యగుణశీల జయభక్తపరిపాల జయకనకచేలా- జయసుందరాకార జయమందరోద్ధార జయనిగమసంచార జయవీరధీరా - జయశరధిగంభీర జయరాజపరివార జయదుష్టసంహార జయశుభాకారా - జయధన.జయపతి జయమానిసంరక్ష జయనిశాచరశిక్ష జయరమావక్షా- జయసురజనారాధ్య జయపుణ్యజనమోక్ష జయపుండరీకాక్ష జయశుభాపేక్షా - జయదాసజనపోష జయనృకేసరివేష జయనిరాకృతదోష జయమంజుభాషా జయసజ్జనోల్లాస జయసత్యప్రకాశ జయఖగాచలవాస జయశ్రీనివాస॥

శ్లో॥ జ్ఞానానందమయం దేవం నిర్మలస్ఫటికాకృతిం।
ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవముపాస్మహే॥

క॥ జ్ఞానానందమయాత్ముని। జ్ఞానాధికమానివేద్యఘనతరకాయున్। మానితవిద్యావశ్యుని। మానసమున తురగవక్త్రు మరి సేవింతున్॥

క॥ విఘ్నాచలదంభోళిని। విఘ్నేశ్వరగణనమైనకవనతాత్మజునిన్। విఘ్నభయశమనకారి యగు విఘ్నేశుని సన్నుతింప వేడుకలలరన్॥

ఉ॥ శ్రీరఘురాముని న్నరవిని శ్రీశితికంధరుని జెన్నరాయునిం। కూరిమి పార్వతింగుహుని గౌరి పాలుని సీరభద్రునిం। భూరికవిప్రసంగవన పుత్రుని పద్మజు గాదిని న్సిరిన్। కోరిక దేవసన్ విబుధ కంజరుల న్గొలిచి యర్థిగడన్॥

ద్విపద॥ శ్రీమద్గజేశుని శ్రితదయాకరుని- బాలనరూపు నీవనజలోచనుని- వేమారు ప్రార్థించి వేడుక-చొన్నంద - నామనంబునను ధ్యానంబు గావించి-కనుబాణ సనాసాతకలికిత్రాణ బంకి - కవనీ ఘణి పణిసంబాత పాణి - వాణిశుశో

ణివాంఛతో నెంచి - రాణించు ముల్లోకరక్షకులయిన । హరిహరబ్రహ్మాదులకు భక్తి మ్రొక్కి । యరవిందప్రియుఁడయిన యిందీవరాప్తు । చరణపంకజములఁ జాలనుతించి - శరధిపుత్రికి శిరస్సాష్టాంగవంద - నము భక్తిగావించి నందవరంబు - కమలీలముగ బ్రోచు కాంతను బొగడి - యంజనీపుత్రునకంజలి జేసి - మంజుల శబ్దసమాన భావముల - వేదశాస్త్రపురాణవిఖ్యాతులయిన - యాదికవివ్యాసులను కవనధిక్ - ప్రార్థించి సుమనుఁ బ్రస్తుతి జేసి - సద్ధణసుల్యాగుణహామునులకు మ్రొక్కి - కాళిదాసాదిసత్కవికావ్యరచన - పాళిని సేవించి ప్రౌఢులైనట్టి - నన్నయభట్టు తిక్కన సోమయాజి - సత్కృతికెక్కి - నసత్కవీంద్రులకు - వినయంబుతో మ్రొక్కి - వేడ్క నుద్ధరుని - యసుపతి వడసిఖ గాద్రీశు కరుణ - పరమ పావనమైన ప్రహ్లాదు కథయు - విరచింపదొడఁగెద వ్విథ మెట్టిదనిన॥

శ్లో॥ మణినా వలయం వలయేన మణిర్మణినా వలయేన విభాతి కరః। కవినా చ విభుర్విభునా చ కవిః కవినా విభునా చ విభాతి సభా। విద్వాంసః కవయో భట్టా గాయకాః పరిహాసకాః । యితిహాసపురాణాని సభా సప్తాంగలక్షణా॥ *

క॥ మాధవు చరిత్రంబులు। శోధింపుచు వేదశాస్త్రసుజ్ఞానమహా । మేధకవిగానపండిత । సాధుజనావళులు గల్గు సభలనుతింతుక్॥ *

క॥ ఉరుసంపత్కళవిభవము । వరగుణమును ఖ్యాతి నిత్యవైభవశుభముల్ । కరుణించి గరుడగిరిహరి। పరగ సభాపతికినిచ్చి పాలన జేయుంక్॥

క॥ ప్రముదంబున సేనమరులకు। క్రమమున వణిజాంపభక్తికై వారిత్వరక్ క్షమ జేసి బ్రోవుమిప్పుడు కమలాసను రాణి వాణి ఘననిభ వేణి। *

ఉ॥ వారిజనాభ సేనల వర్ణన జేయుదరిద్రరూపమా। వార్ధిమీరద్గురితవార్ధిన ఉంచిద వాగ్మినైనసే। కోరిభజింతు మోదమున కొంమనిత్యంప్తఫలంబొసంగవే । నారదమౌనివంద్య సురనాయక శ్రీగరుడాచలేశ్వరా॥

ద్వి॥ శ్రీపరసృసింహుని సేవించి మ్రొక్కి - సామజవరదశావతారంబు - లందు శ్రీవరహరి యవతారమునను - పొందుగా ప్రహ్లాదు పోషించినట్టి - కథ యక్షగానబుగా రచియించ - మధురమైనట్టి బొమ్మనపోతరాజ్య - పద్యంబులోకకొన్నిపాటిగాఁ లిపి । స్వర్ణమౌక ధరచియింపదలచి । కులనైలంధరనందవరకులోద్భవుఁడు । గొనకౌనికుత్సగోత్రసంభవుడు। బాడిచలక్ష్మశాబ్దిపూర్ణచంద్రుండు । కడు వేడ్క గాసుబ్బకవియు ప్రహ్లాదు। మహిమలు నెన్నగా మదినుత్సహించి। సహజలక్షణములు జాలగా నిల్పి। గరుడాద్రియనుముద్ర ఘటియించి కృతిని । విరచింపదొడగెన వ్విధ మెట్టిదనిన॥

కథాప్రారంభము.

ద్విపద॥ శ్రీరమాదేవుఁడాశ్రితరక్షకుండు - కారుణ్యసింధువు కంబుక

డుండు-నారదమౌనిగానాధికప్రియుండు-వారిజాక్షుడు భక్తవరదుండు వెడలె- వైకుంఠపురినిజవనితనుగూడి- సరసోక్తిమరుకేళిసలుపదలంచి- కరమొప్పవాకిటకాదలివారి - రావించియుటకునెవ్వరిదరాకుండ లేవకుండుడటంచులీలగా బలికె - సరసకేళీవిలాసముతోడనుండు-తరిధాతృమానసతనయులై వెలయు సనకసనందనుల్ సంచాలలీల-చను దెంచిగృహమందుచినువేళద్వార- పాలకులటుపారి పరికించిచూచి - బాలులనిలుడని పలికెగావారు - శపియింపదలచిన శౌరియే తెంచి- శపితమన సురలై కుంభినిలోన- దనుజులై జన్మించి తగమూడు యుగము - లనుశత్రులయియుండి యటమీదమరలజయవిజయులవుదురనుజను డనిపలికె - భయమందిదితికినిబాలులై పుట్టి- ముల్లోకముల గెల్చి ముక్కంటిదలచి-బల్లిదులై జనబాధలొనర్ప - శిక్షింపనూరకి శేషుడయిశౌరి - యక్షీణబలు హిరణ్యాక్షునిజంప - కడిమియై హైరణ్యకశ్యపుడంత - జడుడనితనయునిబాలబాధింప - పరమభక్తుండగు ప్రహ్లాదుడెలమి - హరినామమేగతి యనివచియింప - నుక్కుస్తంభంబుననుగ్రుడై వెడలి-రక్కసునిజిక్కించిరియమునన్నృహరి - యవతారుడగుచుప్రహ్లాదురక్షించె - భువనమోహనమైనపుణ్యచారిత్ర- మిరవొందజెప్పెదనదియెట్టిదనిన - రాక్షసేశ్వరుడు హైరణ్యకశ్యపుడు - యక్షచారణసిద్ధసప్పలల్గొల్వ - కొల్వుకూటంబున గూర్చుండవచ్చు - తెలమియు దెలసియానిచ్చరంబిల్ల-నట్టహాసముతోడనమరులు బెదర - కట్టికవాడొచ్చు క్రమమెట్టిదనిన॥ కట్టికవాడొచ్చుట-దరువు-రూపకతాళము-

ఘట్టిగను హైరణ్యకశిపునిసన్నిధికి - కట్టికవాడొచ్చెనుఘనతరముగా

ను - దిట్టముగఅమరులనుదీకరించిగెలిచినట్టి కట్టికవాడొచ్చెనుఘనతరముగా

~~పటుగా~~ గరుడాద్రిపతివైరికొల్వునకు కట్టికవాడొచ్చెనుఘనతరముగా॥

పంతువరాళి- దరువు-ఆటతాళము.

కట్టికవాడొచ్చెను మదాంధుడై కట్టికవాడొచ్చెను- కట్టికవాడొ ఘనతరముగాను దుడ్డుకట్టలాడక త్రికరమునబట్టుక - వారపాగజుట్టివన్నెవస్త్రముగట్టికోరమీసముదిద్దుకొంటూగంభీరుడై । కట్టి॥ చంకలోపలపక్కెజింకచమ్మాఘుబెట్టిహొంకారముగా హేమకంకణములుమోయ - పరమపావనమైనబిరుదుంగలిగినశ్రీగరుడాద్రీశునిస్మరణసేయుచు వేడ్క॥కట్టి॥

హిరణ్యకశిపు-మహారాజుసభకువచ్చుట-ద్వారదరి

ద్విపద॥ శ్రీసౌఖ్యమొప్పంగచిత్రవైఖరుల్ల - భాసురమణిమయంబగుకిరీటంబు - శిరమునధరియించిచెలువలరంగ- కరమురుదంగగీతుగంధంబుదీర్చి- మెచ్చగాఅక్షతల్ మేథావిబెట్టి-పచ్చలునవరత్నప్రభలుచెన్నొంద - హారముల్ మెల్బంధప్రహారముల్ దాల్చి నారెకుఝుణఝుణశబ్దములేపటకె - పదయుగ్మము

లయందుభాసురంబుగనం- పదిలంబుమీరగా బలుకుచునుండ- సన్నంపుబంగారుసరిగెపచ్చడము-బున్నతంబుగ దాల్చియుభయపార్శ్వములు - కరమునవవరత్నకంకణము చెలంగ- యిరవొందఘణఘణయనిపలుకుచుండ- నవరత్నసింహాసనముమీదికవ్రుడు-దివిజశత్రుడువచ్చి తెగువతోనిలిచె॥

హిరణ్యకశిపునివచనముదరువు-త్రిపు-టసావేరి-

శ్రీమహాసంపత్కళాదిస్తోమమైనెన్నొందుధాత్రిని - హేమకశ్యపుడనుచు వేడ్క వెలసియుతడనేను - అష్టదిక్పాలకులనెల్లనుయమరులనుచెర బెట్టి వారలకష్టబెట్టిమదబంచినఘనుడనేను - కిన్నరామరసిద్ధచారణఖేచరోరగసతులునిత్యమునన్నుతింప - కుశాలుజెందినసరసుడేనుదీక్షచే దపమాచరించి సుదీక్షితంబుగధాతచేవరమీక్షితినిగైకొనిన జగదాధ్యత్వుడేంకొన - వార్ధియుల్లిముంగిలివాసిమీనకమఠ - వరాహులైవాసికెకిరినఖగగిరీశునివైరినేను॥

ద్విపద॥ వినరయ్యజనులార వేడుకలలర - ఘనుడైనహైరణ్యకశిపునిమహిమ-ప్రఖ్యాతేనిదితికశ్యపప్రజాపతికి - సుతుడనైజనియించిసురలసాధించి - పరమేష్టిగూర్చితపంబాచరించి- వరములుగైకొనివరశక్తిమెరయ - నమరావతినాథుడగుపురందరుని - సమరంబులోగెల్చియ్యానపుడు- తేజోవతీపురిదేవునిగెల్చి - తేజర్లితిమహాతెగువతోమతను - శమనపురీశునిచాలబాధింప- శ్రమనొందిశరణన్నసెలవిచ్చివిడిచి - నైరుతిగర్వంబణచివేగమున - ధీరతపశ్చిమదిశకేగుదెంచి వరుణునిమర్దించివాయువునొగ్గి - శరణార్థిజేసితిచాలకుబేరు ఈశాన్యమునకేగియిందుశేఖరుని-గాసిగావించకకరుణచేవిడచి- యష్టదిక్కులనునాయాజ్ఞతోనిలిపి-యిష్టఫలంబులుయేవేళనొసగి - మొనసినగ్రహములెకనుజెప్పి-పనిబూని ద్వాదశభానులనోర్చి • రుద్రులనాయాజ్ఞనానరించివాగుల-త్సురప్రమానసులైనసురసిద్ధసాధ్య - పన్నగయక్షాదిపత్నులచేత- కిన్నరగుహ్యాకఖేచరమానిః- వరులచేనరులచేవానరపతుల - చెరలాడుమృగములచేతనునైన- రేయైనబగలైనగృహమునబైట- నాయుధములనైనవనిలోపలను నగణితంబుగనుశస్త్రాలిచేనైన - చావులేకుండగాసరసిజాసనుని- చేవరంబులుగొంటిక్షితిజనులైదర- గావునభువనముల్గలపంగపలయు- వేవేగమంత్రులబిలుపించరయ్య॥ వ॥ వినరోయిసభికులారామాప్రతాపంబెటువంటిదనిన కశ్యపప్రజాపతికత్యంతప్రియకాంతయైనదితియనుకాంతకు అగ్రకుమారుండయిననేచుసృష్టికర్తయయిన చతుర్ముఖబ్రహ్మనుగూర్చి తపస్సుచేసి అమరావతి పట్నానకుబోయి యింద్రునిజయించి తేజోవతిపట్నానికిపోయియగ్నిదేవునిజయించిశమనపురీపట్నానకుపోయి యమునిజయించి లాక్షావతిపట్నానికిపోయి నైరుతునిజయించి సిద్ధావతీపట్నానికిపోయి వరుణునిజయించి

అంజనావతీ పట్నానికిపోయి వాయుపుజయించి అలకావతీపట్నానికిపోయి కుబేరునిజయించి కైలాసమునకుబోయి శంకరునికరుణచేవడిచిఅష్టదిక్పాలకులునవగ్రహంబులు ఏకాదశరుద్రులు ద్వాదశాదిత్యులుచతుర్దశభువనములుబోగలవీరప్రతాపశాలురజయించి దేవతలచేత చావులేకుండా పక్షులచేతమృగములచేత చావులేకుండా నరులచేవానరులచే చావులేకుండాఆయుధాలచేచావులేకుండా రాత్రిచావులేకుండా పగలుచావులేకుండా యింటిలో చావులేకుండా వెలుపటచావులేకుండా త్రిలోకభీకరుడనైయున్నానిదిగో నంవాసాన్నిధ్యమునకు నామంత్రియైయున్న చంపకాసురుని చెలిమికాసురునిఅంధకాసురుని సోమకాసురుని వీరిని అతిత్వరితంబుగా పిలుచుక రారావోరికటికాఆలాగేపిలుచుకవచ్చెద స్వామి దానవేంద్రా॥

మంత్రులువచ్చుట. దరువు- మధ్యమావతి- ఆదితాళము.

యింత్రుసొంతు పెంపుమీరగ। హైరణ్యకశిపునిమంత్రి॥ చంపకాసురుడువచ్చె చంపకకుసుమమాలికజార ॥ సోమశేఖరుని పూజ నేమముమీరగ జేసి సోమకాసురుడువచ్చె పూర్ణసోముని దైవదక్షి వెలుంగుచు ॥ చలమునదిపెజాలబట్టి సంగరమునకోటినటి చెలిమికాసురుడువచ్చె చెన్నుమీరసభలుజూడ ॥ అందముగానందముగా హారములుశోభిల్లగనందరు వెరగందిచూడ నంధకాసురుడువచ్చె॥ భాసురమగునగరుడాద్రివాసునివైరినిగొల్వ- భాసితముఖమునపరహాసముపెంపొందగాను

మంత్రులవచనము.

క॥ జయదానవనుజకులోత్తమ జయజయగంభీరహృదయజయనగధీరా।
జయజయసుశీలరాయ జయజయహైరణ్యకశిపజయజయస్వామీ॥

దరువు- ఆదితాళము.

దండాముదండాము దైత్యేంద్రా । దనుజేంద్రా త్రిజగదీశ దశదిశాజనభీండానప్రియనీకు॥ దం॥ మందహాసవదనారవిందసుందరామందకుందరదన శ్రీరంజరమదనానీకు॥ దం॥ రాక్షసకులాధ్యక్షయక్షసంరక్షదక్షజాతు। కుజనశిక్షకారాక్షసేశ్వరనీకు॥ దం॥ గరుడాద్రీశ్వరాసైరికజలిగంభీరా। సరసజాభాక్షవైరిహారపూజావిధానానీకు॥ దం॥

గీ॥ కటికవానిచేతకడువేగమున మమ్ము । పిలువనంపినకార్యార్థమేమి। ఆసతీయవలయునఖిలేంద్రహైరణ్యకశ్యపేంద్రసాంద్రకరుణమీరా॥

వ॥ మమ్ముపిలువనంపినకార్యార్థమేమో జెప్పవయ్యాదానవేంద్రా॥

హైరణ్యకశిపునివచనము- జంపెతాళము.

శిరమొప్పమంత్రిశేఖరులార దేవతలు పరగ నాచరలోన బాగియున్న్నారా। అష్టదిక్పాలకులుఅధికపరిసంగములు జేష్టలెల్లనుమాని బలగియున్నా

రా॥ క్రమముతో మతనవగ్రహములును నాయాజ్ఞలో భ్రమలెల్ల విడిచి సంభ్రమతనున్నారా। ఫణులెల్ల త్రియాడక సంఘణిసమూహంబెల్ల అణగియుండు రోతే రోయాసియున్నారా॥ గరుడాద్రినిలయుడనైనకను కన్నులను పరికింపుచున్నార భయమిరీత లేక॥

వ॥ వినరోయి మంత్రిశేఖరులారా గరుడగంధర్వయక్షవిద్యాధర రాక్షసనాగముఖ్యులు మొదలయినవారు నాయాజ్ఞలో వున్నారా యేమయ్యా॥

మంత్రుల వచనము.

క॥ దేవా హిరణ్యకశ్యప నీవిచ్చిన యాజ్ఞ విడిచి దాటుపోవచ్చునె। పోవగ తావే దేరికి భూవర మీయాజ్ఞ త్రొక్కువడమిలోనెల్లన్

వ॥ వినవయ్యా స్వామి దానవేంద్రా గరుడగంధర్వయక్షవిద్యాధరాసురనాగముఖ్యులున్ను యేకాదశరుద్రులున్ను మహారాజులున్ను ద్వాదశాదిత్యులున్ను మహావీరాదివిహరణశూరులున్ను మీయాజ్ఞలోనే వున్నారయ్యా స్వామి దానవేంద్రా॥ *

హిరణ్యకశిపుని వచనము.

గీ॥ వినరకటికవాడనీ వలయిప్పుడు। రంభయూర్వశీ మొదలయిన రాజముఖుల। నపురమీరంగ వారల నాట్యమహిమ। విచిత్రము జేయవలెనెగ బిలువనంపు.

వ॥ వినరా హోరి కట్టికవాడా యీసమయంబున రంభ యూర్వశి మేనకాద్యప్సరసలను పిలుచుకొని రారా యోరి అలాగే పంపుతున్నానయ్యా స్వామి దానవేంద్రా॥

రంభవూర్వశులు వచ్చుట - ద్విపద - శంకరాభరణము.

శ్రీమించు రవికె మేల్ చీర ధరించి - పోమానిమించిన సు- దరాస్యమున ॥ పొంకమౌ కుంకుమబొట్టుగిలించి। పంకజాక్షులకెల్ల భాసురంబుగను - కాటుక దిద్ది బలుకాళిక చెన్నొందు - నీటైన [illegible] - [illegible] తాళంకకేళి - కంఠమున [illegible] - సబగ జఘన చకిత నిమద్ధ కాన - భుజగేంద్ర వేణి [illegible] గ సనకాదిముఖ్యరం - [illegible] సుజేసు సన్నిధికి [illegible]॥

పదము - అటతాళము - రేగుప్తి రాగము.

రంభవూర్వశులు తెచ్చిరి మహారాజ [illegible] కి రంభవూర్వశులు తెంచిరి - రంభ [illegible] జృంభింపగ [illegible] నాయులలర [illegible]॥ మేలు [illegible] బలు [illegible] పిలపాచునుదికొ

లులుమెచ్చినశౌలుజేదగా॥ రంభ॥౧॥ మందహాసముతోడనుజన-బృందమం దరుచూడనందెలుముఖ్యాలట్లుందముగా - పదమందులక్ష్యనులానందము జెందగ రం॥ ౨॥ క్షుద్రదైత్యులిచెంత-భళిరెభద్రనాట్యములెంత-నిద్రభోజకులెల్ల విడిచిగరుడాద్రివల్లభునిముద్రధరించి॥రం॥౩॥

దరువు అట తాళము-ముఖారి

చూడదానవరాజచూడు- షోడిమిమీరనేడు- వేడుకభరతపారాధిచతు
భిరయజాడబనాట్యములాడేవిభవము॥చూ॥ ౧
నిండినవేడుకనెలకొనిముప్పదిరెండురాగములనిండుపాటలను॥చూ॥ ౨
దారైననూతనపాఠకులచుదానేరిచినట్టియానేరువులెల్లను॥చూ॥ ౩
హారుడువిధాతయునమరులుమేలనగరుడగిరీశునిఘనముగవిద్యలు॥చూ॥ ౪

దరువు- ఆది తాళము -నాదనామక్రియ రాగము.

దానవేంద్రదయాసాంద్రదానవేంద్ర - దానవేంద్రవరధర్మశిరో
మణి-మానకనినుపలుమారుబాగ జేము॥దా॥
మండితహాటకమణిమయభూషణచండవిక్రమాఖండలమర్దన॥దా॥ ౨
చతురాస్యునిచెహితవ్రగవరములుక్షితిలోవడసినతతోత్సవముగ॥దా॥ ౩
నీకుపాటిగలనిపుణులుగలరేలోకములోజగదేకుండవైతగు॥దా॥ ౪
గరుడగిరీశునికంటెబలుడనిబరిగీతివిలలోభద్రముగాగను॥దా॥ ౫

హిరణ్యకశిపునివచనము.

క॥అంతటవారలగనిబల్। సంతసమునవాట్యపటిమచాలుక్ మాకుక్ సంతోషముమీరాకను।కాంతమణులాలయిండ్లకడకుంజనిరే॥

వ॥వినండేవోభామలారా మీనాట్యంబుజూచిచాలా సంతోషమాయె మీగృహంబులకుమీరుపొండే భామలారా॥ ద్విపద-సావేరి రాగం.

మంత్రిశేఖరులార మనవంశజులకు, మంత్రతంత్రపురాచమర్మంబులెల్ల।తెలియగావలయునుదివిజులబట్టి । పలుమారుహింసించిబలభేదియైన । ఇంద్రునిగొనితెచ్చిహింసగావించి । చంద్రసూర్యాదులచలనంబాసర్చి గోభూసురులబట్టిగొట్టియుకవల । నాభువిదివులమైయునుదినంబులును । నిండినవేడుకనిపుడుమనచిన్న। తనయుడౌప్రహ్లాదుతక్షణంబునను। పెనుపొందనిచటికిబిలుపింపరయ్య॥ వ॥ వినరయ్యా మంత్రిశేఖరులారా మనదనుజకులాచారంబైనవిద్యాభ్యాసంబులుండైన ప్రహ్లాదునికి చదివింపవలయును యీక్షణమందేపిలుపించరయ్యామంత్రిశేఖరులారా॥

ఆలాగేపిలుచుకవచ్చెదనుస్వామి-ప్రహ్లాదుడువచ్చుట.

ద్విపద॥ తిరుమణియునంచుచిత్రిరుచూర్ణపు మెలయ- కరమధికతోడముఖం

బునదీర్చి- చంద్రకావిరుమాలశిరమునఁజుట్టి - చంద్రహారముమెడఁజెలువొప్ప
దాల్చి- రాణించువజ్రాలరవలకెంపులను- మాణిక్యమణులనమరియుండునట్టి
కనకకంకణములుఘనముగామెరయు - పంకేరుహసమానపదములమంచి-మం
జీరములును వేమారుశోభిల్ల- మంజులభాషలమధురామృతంబు - ధారలువర్షిం
పఁగదైవేశశౌరి - నారాయణాజగన్నాథవైకుంఠ - వాసాహరేశ్రీనివాసాయ
టంచు- భాసురంబుగతెరవప్రహ్లాదుఁడు వెడలే॥ దరువు-రూపకతాళము.

చంద్రకావిపట్టముఁజుట్టుకొని ప్రహ్లాదుఁడపుడు - చంద్రాయుధముచేత
బట్టుకొని॥ ౧॥ తిరుమణిశ్రీచూర్ణము మెరయముఖమున దీర్చిహరినృసింహశౌ
రియనుచు చలువధోవతిగట్టుకొని వేడ్కగ మెడను - తులసివనమాలికలబూని
గరుడగిరివాసునకు మ్రొక్కి శిఖనురత్నధరితమగుతురాయిచెక్కి॥

దరువు-అటతాళము-యదుకులకాంభోజిరాగము.

వచ్చెముచ్చటలూర హెచ్చుగప్రహ్లాదుఁడు- హెచ్చుగసఖులు వెంట హె
చ్చరింపుచుగొల్వగా॥ వ॥ ౧॥ పచ్చాలవజ్రాలమణులు-భాసిల్లుకంకణములు
నిచ్చరంజిల్లగ| హస్తనీరజములుశోభిల్ల॥వ॥ ౨॥ ఘల్లుఘల్లుమనికాళ్లగజ్జెలందె
లుమ్రోయసల్లలితమైనమధురసములొలుకఁ పలుకల॥వ॥ ౩॥ భాసురమైనగ
రుడాద్రివాసునకు మ్రొక్కుచుదరహాసముపెంపొంద | జథదొల్లాసుడైతండ్రి
సన్నిధికి॥వ॥ ౪॥ ప్రహ్లాదునివచనము- దరువు- అటతాళము.

శ్రీనివాసుని సేవించరయ్యా ఓజనులార| శ్రీనివాసుని సేవించరయ్యా |
మానసమునహరిధ్యానంబును సే| మమునశోయబాహుమానముగల్గను| శ్రీ॥
౧॥మానితముగమదిపూజజెసి| మదకామక్రోధములుమాని| మదనునివేరుజేసి
పూనిభక్తజనపోషకుడైహరి| గానమచ్చుఘనమునందును ॥శ్రీ॥ ౨॥ మించి
నభక్తినిమీరుగాంచివరదునిమదినెంచి| ఘనమైనమేలుగాంచి| పంచవాయు
వులునట్టిదుష్టప్రపంచమార్గముననపట్టుబడక॥ శ్రీ॥ ౩॥ కరుణాసముద్రుడై
యున్నగంభీరముగను | సరసిజాసనునివేడ్కగన్న పరమపురుషుడిలపరంధా
ముడగుగరుడగిరీశునికరుణగలుగుటకు॥శ్రీ॥ ౪॥

అజీహోచోపుదారీసాహేబు| అమారేరాజాకనేజాకుం| తుమారేబేటా
ప్రహ్లాద|అయాకరకుంబోలోజీకట్టికా | అరెకట్టికా | ఆమచేదానవేంద్రా॥
సన్నిధానైచెజావురే| తుమ్హచేలెంకాకుమారకంఠీరవ ప్రహ్లాదఆలాఆహే
మహ్లూనిసాంగరెఅరేకట్టికా| అడాకట్టికా| నావందవాతెక్ దానవేంద్రవ
కడెశొల్లిట్టంవాడా॥అడాకట్టికా॥

యలాకట్టికా నంవంతండె యాదంతాదానవేంద్రినసన్నిధానకే
హెబాగినన్నికుమారకంఠీరవ నాదంత్యా ప్రహ్లాదనుటంచు యత్తానత హే

శ్లో॥ కట్టికా వినరావోరికట్టికవాడా మాతండ్రియైనదానవేంద్రుని సన్నిధానమునకుపోయి నీకుమారుండైన ప్రహ్లాదుండు వచ్చినాడని చెప్పరావోరికట్టికా అలాగే చెప్పేనయ్యా స్వామి ప్రహ్లాదా॥ కట్టికవానివచనము.

ఆహా స్వామి దానవేంద్రా నీముద్దుకుమారుండైన ప్రహ్లాదుండు వచ్చినాడయ్యా స్వామీ దానవేంద్రా. హిరణ్యకశిపునివచనము.

క॥ రారా దనుజశిఖామణి, రారా చిన్నారిబాల రారా శీలా। రారా ముద్దుల గుబురా। రారా ప్రహ్లాదతనయ రారా విజయా॥ ప్రహ్లాదునివచనము.

క॥ వచ్చితి మీసన్నిధికిం । హెచ్చుగ నను బిల్వనంపనేమి నెపంబో। ముచ్చటలూరగ నాకున్। హెచ్చుగ తెలుపవయ్య దానవపతి దనుజనాథా॥

వ॥ నను పిలుపించిన కార్యార్థమేమో తెలుపవయ్యా దానవేంద్రా.

హిరణ్యకశిపునివచనము.

శ్లో॥ విద్యానామనరస్యరూపమధికం ప్రచ్ఛన్నగుప్తంధనం। విద్యాభోగకరీ యశస్సుఖకరీ విద్యాగురూణాంగురుః । విద్యాబంధుజనో విదేశగమనే విద్యాపరా దేవతా। విద్యా రాజసుపూజ్యతే నహిధనం విద్యావిహీనః పశుః॥

క॥ చదువనివాడజ్ఞుండగు। చదివిన సదసద్వివేకచతురతగల్గున్ । చదువగవలె మనుజులకు। చదివించెద నార్యులొద్ద చదువుము తండ్రీ॥

వ॥ చదువను నేనిమిత్తార్థమై పిలుపించినాను చదువుకోగా కుమారా.

ప్రహ్లాదునివచనము- అలాగె చదువుకొనెదనయ్యా దానవేంద్రా.

హిరణ్యకశిపునివచ॥ క॥ వినరా కట్టికవాడా। ఘనుపొందగ శుక్రు గురునిపిలుచుక రారా। ఘనముగ మనప్రహ్లాదుని। చను చదువగ జేయ నేడు చతురత మెరయన్॥

వ॥ ఓరీ కట్టికవాడా మా బాలుండైన ప్రహ్లాదునికి చదువు చెప్పింపవలెను వంద్యసుజనులమునకు ఆచార్యుడైనటువంటి శుక్రాచార్యులవారిని పిలుచుకరారా వోరికట్టికవాడా॥ అలాగే పిలుచుకవచ్చేనయ్యా స్వామీ.

శుక్రాచార్యులవచ్చుట. దరువు. ఝంపె. ఆదితాళము.

శుక్రాచార్యులు వచ్చిరి। వేడుకమీర। శుక్రాచార్యులువచ్చిరి। శుక్రాచార్యులువచ్చె విక్రమమున గను జవరేశ్వరుని నిజసన్నిధికేతెంచి॥ ౧॥ మెండుగ రుద్రాక్షలు మెడనిండ వేసియును । దండకమండలము ధరియించి రీవిచే॥ శుక్రా॥ ౨॥ పొష్కరముమీర భూతి ధరియించినవారై । కరములజపసరములు గడగి నెన్నడుచు॥ శు॥ ౩॥ భద్రముతై శిష్యులు పారములు చదువ । గురుడాద్రిదానుని నిజదాము నిజదివింప॥ శుక్రా॥ ౩॥

వ॥ వినరావోరికట్టికవాడా నేనువచ్చినరాకట దానవేంద్రునితో చెప్పరావోరికట్టికవాడా. అలాగే చెప్పేనయ్యా శుక్రాచార్యులవారు.

కట్టికవానివచనము ॥ అహా స్వామి దానవేంద్రా దనుజకులాచార్యులైన శుక్రాచార్యులువచ్చినారయ్యా దానవేంద్రా. హిరణ్యకశిపునివచనము.

యమునకళాంభోజి-దరువు-రూపకం.

వందనము గురువరేణ్య దైత్యజన బృందపాలనశరణ్యా॥వంద॥ వందనము మందహాసేందు వదనసుందరానంద మాఖకుండ్య పదద్వంద్వశుక్రాచార్య॥ వందనం-శరణుశరణయ్యా స్వామి.

శుక్రాచార్యులవారు - శుక్రాచార్యులవచనము.

ఉచ్ఛిష్టాధరతే పాపం రొట్టెరోగనివారణం । తత్ఫలంకార్యసిద్ధించ పంచాంగఫలముత్తమం॥

అద్యోదయమార్తాండ మండలోదయాదుపరి చాంద్రమానేన ఈశ్వరనామసం॥ ఆషాఢబ౧౦ బుధవారం ౧౨ ఘడియలు అరుద్రానక్షత్రం ౪౮ ఘడియలు గౌలవాకరణం ౧౩ ఘడియలు యీదినమందు త్యాజంపూజ్యం యాత్రోద్దురేపు దివంశుద్ధి చక్రంగా వున్నది - నన్ను పిలుపించినకార్యార్థమేమి తెలవిమ్మయ్యా దానవేంద్రా॥ హిరణ్యకశిపునివచనము.

శా॥ అంధ్రప్రక్రియమునందు వాడుబలుకొండ స్మృత్వశాక్రియా, గ్రంథంబిందుక లేనుమీరు సురుత్కృతకార్యాచిత్తుల్మనో। బంధుల్మాన్యులు మీకు పెద్దలు మహా పాటించియీబాలకున్ । గ్రంథంబుల్ చదవించి నీకుశలంగా నేసిరక్షింపరే॥

వ॥ శుక్రా ఓన్నమో హిరణ్యకస్య పాదసిద్ధమనే వాక్యమును వానికి అదియెందు వుపదేశించి మంత్రిసేనయులసహాయులుగానిలిపి యీ బాలుని నీతికుశలుని జేయుమని ప్రహ్లాదునొప్పగించి తోడుకొనిపోయి మనినంబోర్దానంతే॥ శుక్రనందనుండు శక్ర వైరినందనునకిట్లనెను.

ఆచార్యునివచనము॥గీ॥అన్నప్రహ్లాద నీకు ఖుదరిశుభము । చదువుకొనుదురునీవు చదువవలయు। చదువవచ్చినవారలు సరసమతులు। చదువురా మన్నన గురుశోభలలోన॥

వ॥ మెతన్నిమిత్యార్థమై చదువుకొందువురావయ్యా అన్నా ప్రహ్లాదా॥ ప్రహ్లాదునివచనము॥ అలాగే చదువుకొనెదనయ్యా ఆచార్యులవారు.

ఆచార్యులవచనము.

చిరికట్టికవాడా మీరందరున్ను గణేశుని ప్రార్థన జేయండ్రావోరి॥

కట్టికవానివచనం. । అలాగే గణేశుని ప్రార్థన జేసేమయ్యా ఆచార్యులవారు॥

ఆచార్యులవచనము॥ శ్లో॥. శుక్లాంబరధరంవిష్ణుం శశివర్ణంచతుర్భుజం ప్రసన్నవదనంధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే॥

కట్టికవానివచనము॥ అలాగేగణపతిప్రార్థన జేస్తిమయ్యా ఆచార్యులవారు,

ఆచార్యులవచనము ॥ వినరావోరికట్టికవాడా మీరందరున్ను ఓన్నమోహిరణ్యకశ్యపాయసిద్ధంనమఅనివ్రాసిచదవండ్రోరి॥

కట్టికవానివచనము॥ అలాగేచదివితిమయ్యాఆచార్యులవారు॥

ఆచార్యులవచనము.

ప్రహ్లాదుడుయేమివ్రాసినాడోవిచారించరావోరికట్టికవాడా.

కట్టికవానివచనము॥ స్వామిప్రహ్లాదా నీవుయేమివ్రాసినావోసెలవవయ్యాస్వామిప్రహ్లాదా.

ప్రహ్లాదునివచనము అగజాననపద్మార్కంగజాననమహర్నిశం। అనేకదంతంభక్తానామేకదంతముపాస్మహే॥

అలాగేగణపతిప్రార్థనజేస్తినయ్యాఆచార్యులవారు - (ఆచార్యులవచనము)

వ్రాలువ్రాయమనంగను వ్రాయవలయు - వ్రాలువజ్రాలు మేలువరాలు- శ్రీబాలుశరసాలుమణులవరాలుకవుల- నేలు- శ్రీలోలుబోలును శ్రీలువ్రాలు

ప్రహ్లాదునివచనము.

అలాగేఓన్నమోనారాయణా దీనదయాళో- భక్తపాలనాభవరోగవైద్యా-నారాయణా అనిచదివినానయ్యాస్వామి॥

ఆచారులవచనము-అట్లనతగదుఅట్లనతగదు । ఓన్నమోహిరణ్యకశ్యపాయసిద్ధంఅనిపల్కవోయిప్రహ్లాదా॥ (ప్రహ్లాదునివచనము)

అలాగుననే। గజవరదాఖట్వాంగవరదా। గంగాజనకా। దీనదయాళో గగనవర్ణా। నగరాజమందిరా। పరమపురుషా।శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండనాయకా। శ్రీనివాసా। నమోనారాయణాయనివ్రాసిచదివినానయ్యాఆచార్యులవారు॥

ఆచార్యులవచనము-ద్విపద॥

బాలుడాప్రహ్లాదభయమింతలేక। వ్రాలువ్రాయమటన్న।వ్రాయవునీవు-నేపలుకవాక్యంబునీకేలరాదు- నీవువేరొకపలుకనేలపల్కెదవు-శోభయభక్తి గలిగిభూపతిమెచ్చునటుల నయముగాచదువుకోనయగుణసాంద్రా॥

వ॥ఓన్నమోహిరణ్యకశ్యపాయసిద్ధమనిపల్కవోయిప్రహ్లాదా॥

ప్రహ్లాదునివచనము ॥ అలాగుననే।దీనదయాళో।భక్తపాలనా।శ్రీమన్నారాయణా । అనేదేకానియితరనామంబు పల్కేదిలేదయ్యాఆచార్యులవారు ॥

హిరణ్యకశిపుని వచనము.

ఓరికట్టికవాడా యీసమయంబున ఆచార్యులసహితంబుగా ప్రహ్లాదునిపిలుచుకరారావోరికట్టికవాడా।కట్టికవానివచనము.

అలాగేపిలుచుకనివచ్చెనయ్యాదానవేంద్రా.

వ॥ఆచార్యులుప్రహ్లాదసహితముగారాజసన్నిధికేతెంచిన॥

హిరణ్యకశిపునివచనము.

క॥ అన్న ప్రహ్లాదనీవును। సన్నుతముగనిన్నినాళ్లుచదివినచదువే। దన్నా పద్యంబొకటిట్టి పన్నుగ నెరిగింపవన్న భావము తెలియన్॥

వ॥ వినరావోరికుమారనీవుచదివినగ్రంథంబులలోన నొకపద్యంబుజెప్పి దానితాత్పర్యమునామనస్సుకు తెలిసేటట్లు చెప్పరాఅర్భకా॥ *

ప్రహ్లాదునివచనము॥ ఉ॥ జొల్లశరీరదారులకు నెల్లను చీకటినూతిలోపలం। ద్రెళ్ళగదిరుగేమనమతిభ్రమణంబున ఖిన్నులై ప్ర। వర్తిల్లక సర్వమున్నతనిదివ్యకళామయమంచు విష్ణునం। దుల్లము జేర్చి తారదవిసుండుట మేలని శాచరాగ్రణీ॥

వ॥ వినవయ్యా దానవేంద్రా। సర్వంవిష్ణుమయంజగతు। అనునిమిత్తంబున ప్రశస్తంబుగా। చిత్తంబుహరిపరాయత్తంబుచేయుట యుత్తమంబని తెలిపి సదివితినయ్యా దానవేంద్రా॥ హిరణ్యకశిపునివచనము.

శా॥ నాకుంజూడగజోద్యమయ్యెడిగదా। నాతండ్రియీబుద్ధిదా। నీకుం లోపలదోచెనోపరులుదుర్నీతుల్ ప్రబోధింపిచిరో। యేకాంతంబునభార్గవుల్ పలికిరోయీదానవశ్రేణికిన్। వైకుంఠుండు కృతాపరాధుడతనిన్ వర్ణింపనీకేటికిన్॥

వినరావోరికుమారా వైకుంఠుండనేవాడు। మనకులవైరివారినిబాగడమ నియెవ్వరుజెప్పినారో। చెప్పరావోరిఅర్భకా॥ ప్రహ్లాదునివచనము.

క॥ తనువాగ్భావలసఖ్యముల్ శ్రవణముల్ దాసత్వముల్ వందవార్చ నముల్ సేవయునాత్మలోనెరుకయున్ సంకీర్తనల్ చింతనం। బులునీదొమ్మిది భక్తిమార్గములసర్వాత్ముల్ హరిన్నమ్మి। జ్ఞనుడైయుండుట భద్రమందు తతులన్ సత్యంబుదైతోత్తమా॥

వ॥ వినవయ్యాస్వామి దానవేంద్రా యీతొమ్మిదిభక్తిమార్గములచేనా రాయణునిసేవించినానయ్యా దానవేంద్రా॥ హిరణ్యకశిపునివచనము.

వ॥ యీవిధంబుకొడుకునుడువులుచెవులకుములుకుల। క్రియనాదవిన పెద వులుదడపుచువదరిపడి గురుసుతునిగనుంగొని యీదుష్టకథలెవ్వరు బోధించి రనిననాచార్యుండుదానవేంద్రునకిట్లనియె॥ ఆచార్యులవచనము॥

క॥ నీపాపనిజదివించెద। నీపాదములానయింకనిపుణతతోడన్। గోపింతు ముదండింతుముగోపింపకుమయ్యదనుజకుంజరవింటే॥

వ॥ వినవయ్యాదానవేంద్రానీకొమారునిలెస్సగాశిక్షించివిద్యచెప్పెదను స్వామినీవుకోపింపవలదయ్యాదానవేంద్రా॥ ఆచార్యులవచనము.

క॥ ఏమేమోయీప్రహ్లాదా। మామానముచూరగొనగమర్యాదానా। వే మారుహేమబలిహాన। నామమెవచింపవయ్యానయగుణసాంద్రా॥

వ॥ వినవయ్యా ప్రహ్లాదా మీసంవ్రదగ్గిరమీకులవైరిని స్తుతించుకారణంబు నమింద్రికి కోపంబువచ్చును యిక నైనా ఓన్నమోనారాయణాయ స్వాహాయనిద్ధమని పలక వయ్యా ప్రహ్లాదా॥ ప్రహ్లాదునివచనము

అలాగున నే యుండిరా మహోహారా వైకుంఠవాసా నారాయణా దీనదయాళో అని నదివేదెళాని యితర నామంబులు బలేకంది లేద యయ్యా ఆచార్యులవారు॥ ఆచార్యులవచనము. ద్విపద.

పంతమేటిరయింకప్రహ్లాదనీవు । సంతసంబున తెల్పనదువుకో గాద । దండింపదలచినదానవేశ్వరుడు । పుండరీకాక్షుని పొగడంగవలదు । వేదశాస్త్రములదగ్గ వేరొందుచదువు । కోదండమున వేసికొట్టెదనిజము॥

వ ॥ వినరా హరిఅరగా ఓన్నమోనారాయణాయ స్వాహాయనిద్ధమని చదివితే నేసరి లేనట్లులయితే కోదండము వేశేగని నిజముని తెలియ పల్కావోయి ప్రహ్లాదా॥ ప్రహ్లాదునివచనము.

అలాగున నే ఓన్నమోనారాయణా దీనదయాళో నాభక్తపాలదాన మోనారాయణాయని చదివేదేగాని యితర నామంబు బలేకదే లేదయ్యా ఆచార్యులవారు॥ ఆచార్యులవచనము.

వినరా వోకట్టికవాడా ప్రహ్లాదుని కొట్ట జపమున వెంటఁబడ్డావోరి॥

కట్టికవానివచనము॥ అలాగే వేశేనయ్యా [illegible]॥

ప్రహ్లాదునివచనము. పదము. [illegible] రాగము. ఆటతాళము.

దానవ వానిని దండింపదలచెను నాను దేవా. నన్ను భాసురముగ నేవి పాలింపవలెనయ్యా నాను దేవా॥ ౧ ॥ దానవేంద్రుని సన్నిధానము దరిఁజేర్చిన నాను దేవా - బూటకపు పలుకు లేల బుద్ధి చెప్పరు దయమానుదేవా॥ ౨॥ తోడుగబలు గ్గలుగల్లి నడికొలకోల చేసెను నాను దేవా - నన్ను నాపుమ జగ్గొట్టిరి యును [illegible] మాలపెగ నాను దేవా॥ ౩॥ కోదండమున నన్ను గొట్టుచు పెరిగె నాను దేవా - [illegible] వా పదపదమున నాను దేవా ॥ ౪ ॥ అండజవాహన అపద్బాంధవ నాను [illegible] కనక [illegible] దేవ్యవాను దేవా॥ ౫॥ [illegible] చూచి [illegible] నాను దేవ - గరుడాద్రివాసయుంటి [illegible] నాను దేవా॥ ౬ ॥ అని [illegible]॥ [illegible] ఉ॥ శ్రీకృష్ణ [illegible] । [illegible] నాను నన్ను దైత్యవరేణ్యుని [illegible] । [illegible] మన్నవిరోధికాస్త్రము । [illegible]॥

ఆచార్యులు ప్రహ్లాదుని దానవేంద్రుని సన్నిధికి తెచ్చుట.

అనిబుజ్జగించి దానవేంద్రుని సన్నిధానము నకుందోడ్కొచ్చి

సీ॥ అమగమనకుమారథానుచింతనసుధామాధుర్యమున మేనుమరచు వాని। నంభో జగర్భాదులభ్యసింపగలేనిహరిభక్తిప్రభావమైనవాని। మాతృగర్భమునజొచ్చి నన్నాదిమొదలుగా జిత్తమాచ్యుతమైన శౌర్యవాని నంకించితన లోన[illegible] చంబు శ్రీవిష్ణు[illegible]లుకువాని। వినయముకారుణ్యబుద్ధివివేకం[illegible]। [illegible] [illegible]నవాని। శమ్యుబు సకలలోకవంభావ్యుజీరిగురుడు। [illegible]దొబ్బె[illegible]॥ ఆచార్యులవచనము.

క॥ [illegible] । [illegible] బలులు[illegible] పారగుడ[illegible]॥ [illegible] శాస్త్రి[illegible]క్షింపు[illegible] నీకు[illegible]బల[illegible]॥

వ॥ వినవయ్యా[illegible] శిక్షించి విద్యాత్త జెప్పినాను [illegible] సంయ్యా[illegible]॥ [illegible] వచనము.

శా॥ [illegible] బమ్మెర[illegible] సం। వే ద్యాంశంబులు జెప్పి[illegible] విద్యాపారమెరుంగ గో రెంతు[illegible] శాస్త్రంబులో। పద్య[illegible] జెప్పి[illegible]ముగ తాత్పర్యంబు [illegible]॥

వ॥ [illegible] రాయుస్థి[illegible] నడుపులో గానొక్క [illegible]ంబు జెప్పి [illegible] మనస్సున తెలిశెటట్లు చెప్పరా డింభకా.

ప్రహ్లాదుని వచనము.

క॥ [illegible] శాస్త్రంబు [illegible] శాస్త్రంబు లు[illegible] మంత్రములో[illegible] [illegible]ండి॥

సీ॥ [illegible] కరములు [illegible] జిహ్వా జిహ్వ। [illegible] సిర ముకాను। విష్ణు[illegible] బుద్ధి [illegible] మనము। [illegible] పురుషో త్తము నిరి బుద్ధిబుద్ధి। [illegible] దేవు నిచిత్రి[illegible]। చక్రహస్తు[illegible] పదాబ్జ[illegible]। [illegible]నిధవు జెప్పెడి గురుడు గురుడు। తండ్రి[illegible]రు జేరుమా [illegible]తండ్రి॥

సీ॥ [illegible] నగుంభీనస[illegible] స్త్రీ గాక। వైకుంఠు[illegible]వ క్త్రంబు వక్త్రమే [illegible] గాక। హరిపూజనము లేని [illegible] స్తంబు [illegible] తదర్వి [illegible]క। కమలేశు [illegible] కన్నులే కన[illegible]లు గాక। చకిచింత లేలు[illegible] మేతరళ సలిల బుద్బుదంబు గాక। విష్ణుభక్తి లేని బుధుండు విబుధుడే। పాదయుగ్మము[illegible] గాక॥

వ॥ వినవయ్యా[illegible] రాచర[illegible] రేణు[illegible] స్థావ

రజంగమాదులయందున్న సర్వంవిష్ణుమయం జగత్తనియెడివాక్యంబులువే
దాంతంబు మొదలైన దివ్యకథలయందు మొరబెట్టుచున్నదిగావున నెల్లవారికి
ని శ్రీమన్నారాయణమూర్తియే గతియనిసదివినానయ్యా దానవేంద్రా॥

వ॥ అనిన దానవేంద్రుండు బాలునినవలోకించి యిట్లనియె॥

హిరణ్యకశిపునివచనం॥ క॥ ఒజ్జలు చెప్పనియీమతి। నజ్ఞాతుడవైననీకుమరియె
వ్వరిచే। నజ్ఞాతమయ్యె బాలక। తజ్జనులం బేరుకొనుముతగనా మ్రోలన్॥

వ॥ వినరా డింభకా యీ దుష్టకథలు యెవ్వరు బోధించినారో చెప్పరా
అనిన తండ్రికి ప్రహ్లాదుండిట్లనియె॥ ప్రహ్లాదునివచనము.

ఉ॥ అచ్చపుచీకటింబడి గృహవ్రతులై విషయప్రసక్తులై। చచ్చుచుబు
ట్టుచుం బరలజర్వితచర్వణులైనవారికిన్। జెచ్చెరబుట్టునే పరులుజెప్పిననైనని
జేచ్ఛనైన నే మ్రిచ్చిననైన గాసలకనేగిననైన హరిప్రబోధముల్॥

వ॥ వినవయ్యా దానవేంద్రా శ్రీమన్నారాయణుండే గతియనినాస్వ
యంకృతంనుంచివదిననా నేగాని మరియెవ్వరు జెప్పలేదయ్యా దానవేంద్రా.
అనినబాలునివచనంబులుకర్ణకఠోరంబులై తోచినఆచార్యులంజూచిదాన
వేంద్రుండిట్లనియె॥ హిరణ్యకశిపునివచనము.

శా॥ పటుతరనీతిశాస్త్రచయపారగుజేసెదననిచుబాలు। వట్టిగాని
పోయివానికిననహాణమునైన విరోధిశాస్త్రము। లుటిలెల జెప్పివాడివుభృగు
ప్రవదుండవటంచునంటుటిం। కటకటబ్రాంహణాకృతివి గాక యథాథవు
బ్రాంహణుండవే॥ *

వ॥ వినరయ్యా ఆచార్యులవారు యీ బాలుని నీతిశాస్త్రముని జేసెదమని చెప్పిపిలు
చుకపోయి వీనికికొరగాని దుష్టకథలు బోధించితిరేమయ్యా ఆచార్యులవారు॥

ఆచార్యులవచనము.

క॥ మిత్రులముపురోహితులము। బాత్రులమేమదియుగాక భాగవతుల
ముని। వృత్తునినీటువలెసేయగ। శత్రులమేదైత్యజలధిచంద్రమవింటే॥

వ॥ వినవయ్యా దానవేంద్రా మీకు మిత్రులము పురోహితులము భాగవత
ములోత్తములనిపించుకొన్నవారము ఇట్లా కుహాకములు చేసేమా మామీద
మీరుకోపించవలదయ్యా దానవేంద్రా॥ ద్విపద-ముఖారీరాగము.

అంతఃపురంబు తానతివేగమున। సంతసంబున స్నానసంధ్యలుదీర్చ।
నంతరంగంబునన ప్పుడుదలచి; వింతగానటుమళ్ళివిఖ్యాత లయిన। మంత్రినం
దనులారమనరాజుపేరు। భ్రాంతిగాజదువుడీభయభక్తిగలిగి। యనిచెప్పిగు
రుడు తానాలయంబునకు జనె మనస్నానాదిజపకృత్యములకు॥

వ॥ వినరా హిరణ్యప్రహ్లాదా నేను జపకృత్యములదీర్చుకొనివస్తున్నాను

మీరు ఓంనమోహిరణ్యకశ్యపాయసిద్ధంని చదువుకొంటూవుండండ్రా ఓరి శిష్యులారా॥

శిష్యులవచనము.

ఆలాగేనోయిరండ్రయ్యాస్వామిఆచార్యులవారు.

క॥ ఆటలకుదన్నారంమని । పాటించినిశాటసుతులు భాషించినదోం పాటకులేంద్రకుమారుడు । పాటవములవారిజేరిప్రజ్ఞాన్వితుడై॥

ఉ॥ బాలకులారరండుమనప్రాయపుబాలురుగొందఱుర్విపై। గూలుట గంటిరేగురుడుక్రూరుడనర్థచయంబునస్గు । దుశ్శీలతనర్థకల్పనముజెప్పెడిగ్రాహ్యముగాదుశాస్త్రము । ల్మెలెరుగిందన్వినినమీకునిరంతరభద్రమయ్యెడిన్॥

వ॥ వినరోయి తంములారా మీకునిరంతరమున్నూ భద్రముగావుండేటటువంటిబోధచేస్తున్నాను రాండ్రోయితంములారా॥

అనినబాలురిట్లనిరి॥ బాలులవచనము॥

క॥ క్షుద్రులమగుచునునాలుగు । సముద్రంబులనడుమగల్గుములోకజనో । పద్రవముజెయుమనకుఁ । భద్రధిభగుమేలువిస్యప్రాప్తంబగునే॥

వ॥ వినవోయియన్నా యీచటసముద్ర మధ్యంబున ననేకగోభూసురహింసలుజేసి క్షుద్రజన్ములనుకు మనకట్టిసద్విద్యకలిగేక్రమంబెట్లనో జెప్పవోయివన్నాప్రహ్లాదా॥ ప్రహ్లాదునివచనము.

వ॥ సవినుడుసకలజన్మంబులయందునుశుభమోక్షచరణకారణంబైనమానుషజన్మంఅదుర్లభం బందు బురుషత్వంబు దుర్లభంబదియు శతవర్షపరిమితంబైన జీవితకాలంబు నియతంబైయుండునందు సగమంధకార బంధురంబై రాత్రి రూపంబుననిద్రా దివ్యవహారంబులని రర్థకంబైచను జిక్కినపంచాశద్వత్సరంబుల బాల్యకౌమారకైశోర వయోవిశేషంబులచేత బట్టువడి దురవగాహంబులైన కామక్రోధలోభ మోహమద మాత్సర్యంబులను పాశంబులగట్టుబడివిడివడిసమర్థుండుగాక ప్రాణంబులకంటే మధురాయమానమైన కృష్ణకులోనై భృత్యాతసహరణీకమజంబుల ప్రాణహానియైన నంగీకరించి పరార్థంబుల నర్థింపుచురస్యసంభోగ చాతుర్యసౌందర్య విశేషంబుల ధైర్యవల్లివకాలవిత్రంబులైన కవంబులను మహనీయమంజుల మధురాలాపంబులు గల్గి శివకేలైనశిశువులను పుత్రయోరూపధన్యలగు కన్యలనువినయవివేకవిద్యాలంకారులయిన కుమారనుకామిత ఫలప్రదాతయగు భ్రాతలను మమత్వప్రేమదైన్యజనకులయిన జననిజనకులను సకలసౌజన్యసింధువులైన బంధువులను కనక వస్తువాహన సుందరంబులయిన మందిరంబులను మకరంబులయిన విభృత్యనికరంబులను వంశపరంపనాయత్తంబులయిన విత్తంబుల వర్జింపలేక సంసారంబు నిర్జింపనుపాయంబుగానక తంతువర్గంబున నిర్గమద్వారమూ

న్యంబగుబున మందిరంబు జేరి జిక్కుపడి వెడలెడి పాటవంబుగా దగులువడు కీటకంబు చందంబున గృహస్థుండు స్వయం కృతకర్మబద్ధుండయి శిశ్నోదరాదిసుఖంబుల బ్రమత్తుండై నిజకుటుంబపోషణ పారవశ్యంబున విరక్తిమార్గంబు దెలియనేరక స్వకీయ పరకీయ భిన్నభావంబను సంధకారంబునం బ్రవేశించుం గావున కౌమారసమయంబునను నీభాగవతుండయి పరమభాగవతధర్మంబనుష్ఠింపవలయు దుఃఖంబులు వాంఛితంబులు గాక చేకురుభంగిని సుఖంబు గాలానుసారంబులై లబ్ధంబులగుం గావున వృథాప్రయాసంబున నాయుర్వ్యయంబు సేయందగదు హరిభజనంబున మోక్షంబు సిద్ధించు విష్ణుండు సర్వభూతంబులకు నీశ్వరుండు ప్రియుండు సుహృత్తుండగు దేహిని దేహావసాలపర్యంతంబు నారాయణచరణారవిందసేవనంబు కర్తవ్యంబోయితంములారా॥

సీ॥ కంటిరే మనవారు ఘనులు గృహస్థులై విఫలులైరి కొన్న వెర్రితనము। భద్రార్థులైయుండి పాయరు సంసార పద్ధతి నూరక పట్టువడరి। కలయోనులందెల్ల గర్భాద్యవస్థల పురుషుండు దేహియై పుట్టుచుండు। దన్నెరుంగడు కర్మతంత్రుడై కడుపటు ముట్టుడు భవశతములకునైన। దీనశుభము లేదు దివ్యకీర్తియులేదు। జగతి పుట్టి పుట్టి చచ్చి చచ్చి। పొరల నేల మనకు పుట్టనీ చావనీ త్రోవ వెదకికొనుట దొడ్డబుద్ధి॥

వ॥ అనిన బాలకులిట్లనిరి॥ బాలకుల వచనము॥

క॥ సేవింతుము నిన్నెప్పుడు। భావింతుము రాజవనుచు బహుమానములం। గావింతుము తెలియమునీ। కీవింత సుప్రకాశమే క్రియగలిగెన్॥

వ॥ ఓస్వామి ప్రహ్లాదా నీవేధారవని యహర్నిశాదులయందు నెడబాయకయుంటిమిగదా మాకు తెలియకుండా యీ మహాత్మ్యము నీకేలాగు సంప్రాప్తంబాయెనో చెప్పవన్న ప్రహ్లాదా॥

ప్రహ్లాదుని వచనము- ద్విపద- ఆనందభైరవి రాగము.

వినరయ్య సఖులార విశదంబుగాను - వనజాసనునుగూర్చి వైరులగెల్వ తపమాచరింపమా తండ్రి బోగాంచి - కుడతుడై జంభారి గురురభసమున మా పురిగొల్లాడి మానగరు జొచ్చి। పాపమనక ఘనపతివ్రతయయిన। మాతల్లి చెరగొని మఖరిపుడు బోవ। భూతేశ పురినుండి గొనగ నారదుడు। ఆమార్గమున వచ్చి నాతని నీక్షించి। ఈ — నీ చెర కొందుకోసరము। తెచ్చినాడవు విబుధేంద్ర జఠరమున। సచ్చరిత్రుండయిన పభ్యుడున్నాడు! అని చెరవిడిపించియా పతివ్రతను। తన మాశ్రమంబున తగనుంచి యేమ। గర్భంబులోనుండు గామహానిఘరుడు। నిర్భరమైనట్టి నిశ్చలతత్వ। మాపతిచ్చెను నాకు సంభవంబాయె। మానినియానట చేమాతల్లి మరచె। నటివన మాతండ్రియజుని చేవరము। ఘట

ష్ట్రద్రాగఁ గడుసంభ్రమమున । మము వెంటబెట్టుక మాపురిఁ జొచ్చె । కమని
య్యాముగ పూర్వకథ యిట్టిదనిన॥

వ॥ వినరయ్యా తమ్ములారా మాతండ్రియైన దానవేంద్రుండు దిగ్విజయంబుకొరకు బ్రహ్మనుగూర్చి తపస్సుజేసెనిమిత్తమై యమరాద్రికింబోయె నాసమయంబున దేవేంద్రుండు దండెత్తివచ్చి మాపట్టణమెల్లకొల్లబెట్టి మాతల్లియైనసుసీనను చెరగొనిపోవునట్టిసమయంబున నారదుండు కైలాసమునుంచి యేతెంచి మాతల్లిని చెరవిడిపించి తనయాశ్రమంబునకు దోడ్కొనిపోయి పుత్రికగా భావించుకొనియుండె నప్పుడే నేను గర్భంబులోనుండగా నాకు పరతత్త్వమార్గంబు బోధించెనదియెల్ల నాకనుభవంబయ్యె మాతల్లియు మానని యగుటచే మరచెనంతనజునిచే వరంబునొంది మాతండ్రియేతెంచి కడుసంభ్రమంబున వెంటబెట్టుకొని మాపురంజేరె నిది మాపూర్వవృత్తాంతంబు వినుడు॥

క॥ గురువులు తమకును లోబడు । తెరవులుజెప్పెదరు విష్ణుదివ్యపదవికిన్ । దెరువులు జెప్పరు చీకటి । బరువులు బెట్టుగ నేసబాలకులారా॥

క॥ తెండెల్ల పుస్తకంబుల । నిండాజార్వేనకుమరలనేకేతమునకున్ । రండు విశేషము జెప్పెద । పొండొల్లనివారు కల్మషపుంజముపాలై॥

వ॥ వినరోయి తమ్ములారా ఆచార్యులుచెప్పిన దారములవిసర్జించండి ఆచార్యులిచ్చిన పుస్తకాలవెనకకు నేయండి ఇంకా మీకు విశేషము జెప్పెను రాండి రానివారు పాపపుంజములపాలై పోండ్రోయి తమ్ములారా॥

క॥ ఆడుదము మనము హరికథ । పాడుదమే ప్రొద్దు విష్ణుభద్రయశంబుల్ । వీడుదము దనుజసంగతి । గూడుదము ముకుందభక్తకోటిన్ మాటిన్॥

వ॥ ఆసమయంబున శుక్రాచార్యులే తెరబాలకులు తమతమపుస్తకాలవెనక్కువేసి యాక్షేపణచేయగా నాచార్యుండు రాజసన్నిధికేతెంచియిట్లనియె॥

ఆచార్యులవచనము.

శా॥ రక్షోబాలుర నెల్లనీకొడుకు జేరంజీరి లోనన్ । శిక్షామార్గములెల్ల కల్లలనియాక్షేపించి తానందరిన్ మోక్షాయత్తుల జేసినాడు మనకుం మోసంబువాటిల్లెనిదతత్త్వంబున చక్కజేయవలయున్ దైతేయవంశాగ్రణీ॥

వ॥ వినవయ్యా దానవేంద్రా నీకొమారుడు మేము చెప్పినపాఠంబులని విసర్జించి మేమిచ్చిన పుస్తకాలవెనక్కువేసి ఆక్షేపన జెసెను నేపోయివచ్చెదనీవే విచారించుకోవయ్యా దానవేంద్రా॥

వ॥ అనిచెప్పి శుక్రాచార్యుడేగిన యనంతరంబునఁ బ్రహ్లాదుంజూచి హిరణ్యకశ్యపుండిట్లనియె॥

హిరణ్యకశిపునివచనము.

శా॥ ఆచార్యోక్తముయానిబాలురకు మోక్షాసక్తిబుట్టించినీ హాచాట

త్వముజూపి విష్ణుసహితుఁ గావర్ణించిమద్దైత్యభవం । శౌచారంబులునీరుజేసితి విమూఢాత్మ్కకులదోహని । న్నిచుఁ జంత్రుటమేలు జంపి కులమున్నిదోషపముఁ జెసెదఁ॥ వ॥ వినరాడింభకా ఆచార్యోక్తమయిన చదువువిసర్జించి దురహితములయినవిష్ణుకథలబాలురకు పన్యసించిమతుకులగురువులైన శుక్రాచార్యులనాక్షేపణజేస్తివేమిరాయర్భకా॥

ప్రహ్లాదునివచనము- ద్విపద- ఆనందభైరవి-

దానవరాజేంద్రదైవయోగమున- హానిగల్గునెము త్రికీరమైన విష్ణునామము సేవింపనసురులయందు- కామరూపులుమహాకఠినమానసులు- దుష్టచేష్టలకేలదోబిఁలోత్తములు- శిష్టహింసితులువిశిష్టవర్జితులు - కావునదానవకంఠీరవేంద్రా- నేవానిదుబుద్ధులెల్లమరచితిని - హరిభక్తికంటెనుయతిశయంబయిన- తెరగద్దిముక్తిధీరాగ్రగణ్యా॥

వ॥ వినవయ్యాదానవేంద్రా రక్షోబాలురకెల్ల మోక్షయుక్తులుపదేశంచెస్తివని మందలిస్తిరిగావునదానవులు మహాకఠినాత్ములువారి బుద్ధులుచెరిచినందునసార్థకమేమి పరమపావనుండయిన శ్రీహరినమ్మినాడను యితరనామంబులనేనుడుంచనయ్యాదానవేంద్రా॥

హిరణ్యకశిపునివచనము- దర్వు- మధ్యమావతి- ఆదితాళం.

వైరివీడు వైరివీడు వైఖరమీతగానేడు పౌరుషమున వీనిమెడపైననిల్చిందొబ్బరయ్యా॥ వై॥ నేడునామాటకు బదులువీడు రొందురు తిరిగేమాటలాడ! చున్నాడువీని నేజూడనైనజంపరయ్యా॥ వై॥ కోనవాడయినగరుడాద్రివాసునికిచాలాతనుదాసుడయివ్రేలుచున్నాడు - దైత్యకులనడతవిడిచి॥ వై॥

వ॥వినరాహోరికట్టికవాడామూఢుడయిన ప్రహ్లాదునిచెతనాపేరుచదివించుచదవకపోతే మనహజారంమీద నెక్కించి ద్రొబ్బించిచంపరాహోరి॥

కట్టికవానివచనము-ఆలాగే దొబ్బేనయ్యాదానవేంద్రా.

గీ॥ దానవేంద్రుండితదయలేకనీచుడ। కోపదించిననన్నుగొనుచువేగ
మేడమీదనుంచిమేదినిపయిద్రొబ్బు । మినుచుపలెక్కదమహానుభావా॥

వ॥వినవయ్యాప్రహ్లాదా దానవేంద్రుడుహజారంమేడనుంచి ద్రొబ్బమనిసెలవిచ్చినాడుమిపోదాము రావన్నాప్రహ్లాదా॥ ❋

ప్రహ్లాదునివచనము-ఆలాగేపోదాము రా రాహోరికట్టికవాడా.

దరువు శంకరాభరణం-ఆదితాళము.

హరిహరికోనారాయణా అచ్యుతానందగోవింద - కరుణతోనన్నురక్షించుకంజాతదళలోచనా॥ హ॥ నీపాదపంకజములునేప్రొద్దుసేవింతుమిగులనేపాపములెల్లగనేను తాపసమందారశౌరి॥ హ॥ నేడువాడుదనుజేంద్రు

చూడనైనన్ను పెద్దమేడమీదను కెక్కించి మేదినిపయిఁ ద్రొబ్బుమనెను॥ హా॥ నీవెదిక్కు యితరమయిన దైవములను దలచనొల్లను వనమాలిక నన్నుచే పట్టిదయచూడు శౌరి॥ హా॥ మందహాసవదనారవింద మునిబృందవంద్యమాన సేంద్రిలానందాశ్రమముకుందా॥ హా॥ నిందజెందవలను ముకుందగతుక గరుడాద్రిమందిరసచ్చిదానందయిందిరదీవనయవా॥హా॥౬॥ (ద్విపద ముఖారి)

శ్రీరమణిలోలశృంగారహార-నీరదజదలనేత్రనిర్మలగాత్రశక్తిచాలదు నాకు శాశ్వితములైన। ముక్తిమార్గములిచ్చిముదమునబ్రోవుమీ క్షితిసుఖము లనేనొల్ల దేవ - పక్షీంద్రవాహనపన్నగశయన-దేవజగన్నాథదైవేంద్రవంద్య పావనగరుడాద్రిపాలశ్రీలోల॥

హరేనమోనారాయణాభక్తపాలనాభవరోగవైద్యా.

దరువు పున్నాగవరాళి- ఆదితాళము.

సామినన్నుకరుణజూడరా - సద్గుణసాంద్రా సామినన్నుకరుణజూడరా॥ప॥ సామినన్నుకరుణజూడుమేమియెరుగనివాడను॥ అ॥ నిన్నేనెరనంమి నారసీరజలోచనమౌని పన్నగశయనయాపన్నశరణ్యకన్నతండ్రి క్రోధించెకన్నదికెవ్వరున్నారు॥ సా॥ చింతితఫలదాయకనిగమాంతసంచారజగదంతరాత్మకాది మధ్యాంతరనితనిన్నెంతురా యీవేళయింతింతనిచూడకనా॥ సా॥ వాసుదేవవరదుడని వాసాకేశవగరుడాద్రివాసవైకుంఠవాస వాసవపోషమానసతీమందనమనమంజులభావనా॥సా॥౮॥

క॥ కూరుండైదనుజేంద్రుడు। గీరతనయుమేడనుండిదిగి ద్రొబ్బుడు॥ గంభీరతపనీకినద్రొబ్బిరి। కారుణ్యాంబుధివినన్నుగావుధరిత్రీ॥

శ్లో॥ విష్ణుశక్తేజగన్మాతః శంఖవర్ణమహీతలే। అనేకరత్నసంభూతే భూమిదేవినమోస్తుతే॥ వ॥ విష్ణుశక్తివైజగజ్జననివై యనేకరత్నములతోగూడుకొన్నట్టియాభూదేవినీకునమస్కరించెదనప్పా నాశ్రమనివారింపవమ్మాయని ప్రహ్లాదుండు వేడుచుండ నాతని రక్షింపభూదేవియేతెంచెనట్లనిన। భూదేవివచ్చుట॥ దరువు-మధ్యమావతిరాగము-ఆదితాళము.

వచ్చెనుభూదేవివైఖరిమీరా। ముచ్చటప్రహ్లాదుబ్రోచెమోదముతోడుతను॥ వ॥ బంగారుసొమ్ములుబెట్టిపట్టుచీరమొలగట్టిపురంగైనరవికెదొడిగిరిహసించుకాంతితోడ॥వ॥౧॥ సకలజనులుప్పొంగిచూడసామజయానమ్ముతోడ। ప్రకటమైనవేణికటిపైభాసురముగతూగియాడ॥వ॥౨॥ వరసుందరమైనగరుడాద్రిమందిరుని సద్భక్తునియందు చాలాకరుణగల్గిన మందహాసముఖముతోడ॥వ॥౩॥ వ॥ ఇట్లేతెంచి ప్రహ్లాదునింగాంచుభూదేవియిట్లనియె॥

భూదేవివచనము-ద్విపద.

భాగవతాధ్యక్ష పావనదక్ష । భోగీంద్రశయన తారబుధపరివార। బాలుడా ప్రహ్లాద పరగంగనిన్ను। పాలింపవచ్చితిభయముపడవలదు। వాలాయము గ శ్రీనివాసుని గొల్వ। నేలగల్గును భయమెవ్వరికైన । బలము చేమకరి చేయాసామజాధిపుని। చాలబాధించినసమయంబునందు। కడుడస్సి కరిరాజు కంజాక్షు బొగడ। దేవుమకరినిజంపి చెన్నుగాకరిని । రక్షించె శౌరియా రాక్షసుల్ సేయు। శిక్షలనీకేల సిద్ధించుభయము॥

వ॥ వినవయ్యా నీవు పరమభాగవతశిఖామణి ఆదిశేషావతారుండవు కావున నిన్ను రక్షించేనిమిత్తమై యిందువచ్చినాను నీవు భయపడలదు వపూర్వంబున గజేంద్రుని మకరి నిహింసింప గరుణించి యాక్షణంబున నేతెంచి మకరిం జంపి గజేంద్రుం గాంచినట్టి శ్రీమన్నారయణమూర్తి నిన్ను రక్షించునయ్యా పరమభాగవతశిఖామణి॥ ప్రహ్లాదునివచనము.

దర్వు-ఆదితాళము-శుద్ధశాంబోజిరాగము.

తల్లిభూదేవినీదయచేత బ్రతికితిని పూల్లాబ్జదళలోచన పూర్ణచంద్రనిభాస్య॥ ౧॥ కొండవామేడనుంచి పుడమిమీదికి ద్రొబ్బకడగి మహాపరాక్రమడయినా బ్రహ్మజాశ॥ తల్లి॥ ౨ ॥ రక్కసులరేడు మక్కువింతయు లేక శిక్షించిన నన్ను గక్కునదోసెను॥ తల్లి॥ ౩॥ గరుడాద్రివాసుని కారుణ్యమున వచ్చి కరము పట్టినన్ను గారవించితి వేట్కి॥ తల్లి॥ ౪॥

క॥ ఎల్లజగంబులకును మరి। తల్లివి గానుండు గానదయతో నన్నున్। మొల్లము గ బ్రోచితివి సరి। యుల్లాసముతో డనీవు సకిజనమ్మీ ॥ వ॥ వినవమ్మా భూదేవినీదయారసము జేత సుబ్రతికితిని నీవింకనిచ్చట నుంటే విశేషము గానుండదు నీవుపోయి రావమ్మా తల్లి॥ భూమిదేవివచనము. దర్వు-నాదనామక్రియ ఆది।

పోయివచ్చెదనయ్యా పుణ్యశరీర మానికేయ- భక్తాళిసహాయ- ప్రహ్లాద నేను॥ కంజాతభవనుత సతతమానవిధేయ మంజుభాషణమహిమ లెన్నశక్యమా॥ పో॥ దానవేంద్రుడు సేయుహీనహింసలు నిన్ను పూనిసోకవు పోతిరిభవనవందిత । పోయి ॥ భద్రమాయినట్టి గరుడాద్రివాసుని- నిజము ద్రధరించిన సముద్రగంభీర నేను। పోయి॥

గీ॥ పోయివచ్చెద ప్రహ్లాద భువనమోద। భక్తవరదుని బాగ డెడు పావనులకు హింసలెల్లను సుఖములో హేమవర్ణ। చాలదయనంరిచు సుగుధామ సత్యకామ॥

వ॥ వినవయ్యా ప్రహ్లాదా నీవు పరమభాగవతశిఖామణి యాదిశేషావతారుండవు దానవులు చెసిన హింసలు జందకుండా శ్రీమన్నారాయణమూర్తి నిన్ను రక్షించునయ్యా పరమభాగవతశిఖామణి॥

ప్రహ్లాదునివచనము- దర్బ్వనీలాంబరి-ఆది.

భూదేవికరుణనుంచి- భువనమోహన బ్రతికితికామితభక్తాళిరక్షకంజద ళాక్షా॥ భూ॥ లోకనాయకసుశ్లోకపాక శాసనవందితానేక పావనశ్రీకాంతా నీలవర్ణాచ్యుతానంతా॥ భూ॥ నీవేపికుట-నీరసము చరితదేవాదిదేవా సర్వేశ-పావనగరుడాద్రివాసపాలితకేశా॥

వ॥ఇట్లుహరినుతింపుచుప్రహ్లాదుండు వెలుంగుచుండంగాన్చికట్టికవాడు హిరణ్యకశిపునికడకుంజని యిట్లనియె॥ కట్టికవానివచనము.

గీ॥ దనుజనాయకనీముద్దుతనయుడయినబాలుప్రహ్లాదుదోడాట-నిభ్రమముగను మేడనెక్కించిద్రోబ్బినమికటటముగ। తేజరిల్లుచునున్నాడు దేవవైరి॥

వ॥వినవయ్యా దానవేంద్రా నీకుమారుని మేడమీదనెక్కించిద్రోబ్బించినా చావులేకుండాకోటిసూర్యప్రకాశముగా వెలుగుచున్నాడయ్యాస్వామీ దానవేంద్రా॥ హిరణ్యకశిపునివచనము.

క॥ఆహాయేమివిచిత్రము। సాహసబలాఢ్యుండు గా నిశౌర్యుడు గాని। బహుమహిమకాడువినిశ్చితముగా వించుతురగు నే నెరిగింతుంక॥

క॥ మదకరిని దెచ్చి యిప్పుడు। ముదమానప్రహ్లాదుబట్టి ముందరబలమోప్ప దమునద్రోక్కించినమరికదలకనుజచ్చుకట్టికవాడా॥

వ॥ వినరాకట్టికవాడా మూఢుడైనప్రహ్లాదునిచంపవలెనుజాగ్రతగా మావంట్లకునిపిలుచుకరారావోరీ॥

అలాగేపిలుచుకవచ్చేదయ్యాస్వామీదానవేంద్రా॥ మావటిడువచ్చుట॥

దరువు-అటతాళము- పంతువరాళీ.

మావటీడువచ్చెను- మదాంధుడై- మావటీడువచ్చెను మావటీడువచ్చెమంచివన్నెలచంద్రకావివస్త్రముజుట్టికీరీటిధోల్చుచు॥ మా॥ ౧॥పొంకముగా హేమకంకణములుమ్రోయవంకరయిన మేలిలాకుశమునుబట్టి॥ మా॥ భక్తపాలనఖగపర్వతనిలయుభక్తునిద్రోక్కింపభద్రేభమునుగొంచు॥ మా॥ ౩॥

దరువు-ఆదితాళము.

భల్లాకేహింపుతవాలే। అల్లాసాహేబుమేరోసలాం । దేఖోయిరాజాసలాం।హిరణ్యకశిపసలాం॥ ౧ ॥ సాంగాంవేగోష్టితుమచెబంగా శౌరస్త్రాబాలే। మంగళాంగేఅవఘేవహిపాలకతుమచెసలాం॥ ౨ ॥ దితికశ్యపతనూజదివిజారిమర్ధిశీద ! హదినాలుగుభువనంగళు అర్థివియిరువానిమగెసలాం॥ ౩॥ గరుడాద్రివాసునకు కడువైభీకరమూర్తివని । ఖ్యాతిబరగినసాహిసలాం॥ ౪॥

వ॥ సలాంసలామయ్యాస్వామీ దానవేంద్రా నన్నుపిలుపించినకార్యార్థమేమోజెప్పవయ్యా॥ హిరణ్యకశిపునివచనము-ద్విపద.

ఓరిమాష్టికవర్యయుద్ధండధైర్య । మీరలనేకులమితబలోత్తములు। నకొల్వులోనుండెనాశత్రువులకు । భీకరవృత్తిచేభీతిబుట్టించి। సురసిద్ధసాధ్యాదుల్ములమునుబడచి । పరభయంకరులని యెరిగెనమీరు । అక్షౌహిణీబలమందులవు । సూక్ష్మగ్రాహ్యుండవేచూప్పనైన । బాలుప్రహ్లాదుని భయమనయంబును। చాలగాబోధించుబదవకయున్నా । బలమైననీదంతిపదమునగట్టి । చలమునద్రొక్కించిచంపరావోరీ॥ మాష్టికునివచనము.

ఆలాగేచంపేనయ్యాస్వామీదానవేంద్రా॥

దరువు- ఆదితాళము- రేగుప్తిరాగము

వినవయ్యాప్రహ్లాదా। వితరగుణవిబుధాహ్లాదా। దనుజేశునీతోవాదా।నీకతగదునుమిబ్బదుపాదా॥ వి॥౧॥ హాటకనగసమధీరా। వరహాటకమణిగణహారాకోటిమన్మథాకారా ॥ దనుజకోటీశ్వరసుకుమార॥వి॥ ౨॥ పిలిచి తెపలుకివదేలగంభిరజలధిగుణశీలవలదుసుమీయిదిమేలావట్టివాదు లేలవరచెవా ! ౩॥ గరుడాద్రీశునినీవుబలుఘనుండవనుచుబలేరాఘు ! పరమపావనయీతావువిడిచిపదపదవయ్యాలేలేవు॥౪॥

ద్విపద॥ దానవాగ్రణిముద్దుతనయప్రహ్లాద । పూనిజెప్పెదనుసద్బుద్ధిమార్గంబు। వినవయ్యాపన్నగావినయప్రహ్లాద । ఘనుడైనహిరణ్యకశిపునింపొగడు। పాలించుదనుజభూపాలుడుసిన్ను। చాలదివ్యజ్ఞానసరణులువిడువు। జలజాతదళనేత్రసద్భక్తపాత్రకులదీపప్రహ్లాదగురుజనాహ్లాదా॥

ప్రహ్లాదునివచనము.

గీ॥ మాపటికుడనీవు వేమారుబుద్ధి । మార్గముజెప్పెదవు నాకెబద్ధమనచు। వాసుదేవునివర్ణించువాడనేను। యితరనామంబుబలుకనుయిదినిజంబు॥

మావటీక-ప్రహ్లాదులసంవాదము॥ దరువు ఆదితాళము.

మా॥ యెంతజెప్పినవినవేలనాతోబల్ పంతములాడేవు ప్రహ్లాదా॥ ౧

ప్ర॥ ఓరి-పంతమాడుటనీ వెంతవాడవునా। చెంతకుబావోరివింతగ॥ ౨

మా॥ యింతహఠమేల-హిరణ్యకశిపునంతింతునంటేనిన్నువిడుతును॥ ౩

ప్ర॥ విడువకనన్నునీవేమిచేసేవురండగిమాష్టికుడాఘనముగ॥ ౪

మా॥ ఘనమేమియేనుంగకాలనినినుగట్టవ్రుడమిపా త్రొక్కింతురావన్నుగ॥ ౫

ప్ర॥ పన్నుగనాపైనకరిసిద్రొక్కించినని న్నెజంపురశౌరినిజముగ॥ ౬

మా॥ నిజముబద్ధమునేజూడవలయునుభుజగశయనునీజూపుపొందుగ॥ ౭

ప్ర॥ పొందుగనేనుముకుందునిపాదారవిందములే సేవింతురా॥ ౮

మా॥ సేవింపమాకుల్లాచారహితముగాదుభూవరునిపేరుబొగడురా॥ ౯

ప్ర॥ పొగడవారలేబుద్ధిపొందదునీసిట్టుత్వగనతగవుజెప్పరాదుగా॥ ౧౦

మా॥ తగదటి వానిన్ని దండించి చంపెను దిగులు గల్గి బ్రహ్మకు స్థిరముగా॥ ౧౧
ప్ర॥ దిగులేమి రాదు మతి తీన నన్ను పాలింప ఖగశైల వాధు వికరుణా రా॥ ౧౨

గీ॥ దుర్మతాంతటి వి రానన్నదోసమనక। మత్తకరికాలిగట్టనీ మదమణంతు। చూడు నిను బ్రోచువాడెవడాడు నేడు। దనుజకుల హీన ప్రహ్లాద ధరణిలోన॥

వ॥ వినరా వోరి ప్రహ్లాదా నన్ను దుర్మతి యింటివై నా చింత లేదు నా మదపు టేనుగ కాలికి కట్టించి దొక్కిస్తావున్నాను నిన్ను రక్షించే రక్షకుడెవడో గూడ రా వోరి ప్రహ్లాదా॥

ప్రహ్లాదుని వచనము.

శ్లో॥ శ్రీమత్పంకజలోచనం శుభకరం సీతాంశుబింబాననం। గౌరీశామరవందితం రిపుహరం కారుణ్యసింధుం హరిం। లక్ష్మీహృత్కమలారుణం గిరిధరం లావణ్యభక్తావనం। వ దేహాంఖగరాజ శైలనిలయం వైకుంఠవాసం సదా॥

వ॥ హా రే దీనదయాళో భక్తపాలన నారాయణా యనుచు నా కరిదంతంబుల బట్టిన కరి పృథివి పై వ్రాలె నంత కట్టికవాడు హిరణ్యకశిపుని సమీపంబున కేగి యిట్లని యె॥

కట్టికవాని వచనము॥

గీ॥ దానవాగ్రణి మనమదంతి నేడు। ధరణి పైగూలె నిక నేమి తగవు గల్దు। బాలు ప్రహ్లాదు దండింప జాలు మాట। ఆనతియొసంగు మిక వేరె నసురవైరి॥

వ॥ వినవయ్యా దానవేంద్రా మన మదపు టేనుగను ప్రహ్లాదుడు చంపెను నింక నేమి సేయవలెనో సెలవియ్యవయ్యా దానవేంద్రా॥

హిరణ్యకశిపుని వచనము.

వినరా వోరి కట్టికవాడా యీ సమయంబున ప్రహ్లాదుని మందరాచలం మీద నెక్కించి ద్రొబ్బరా వోరి కట్టికవాతా॥

క॥ యిందరు వినుడి యిక మీ। రందరు గూడి యట్టహాసముతో డక్క। పొందుగ మన ప్రహ్లాదుని। మందరగిరి మీద నుంచి ద్రొబ్బరయ్యా॥

వ॥ అనిన దానవేంద్రుడా జ్ఞాపించిన వారలెల్ల బాలుండైన ప్రహ్లాదుని మందరగిరికిం దోడ్కొనిబోయెడు వార్త విని స్వార్తిమీర సుశీలాదేవి వచ్చె డు విధంబెట్లనిన॥

సుశీలాదేవి వచ్చుట. ద్విపద-యదుకులకాంభోజి.

శ్రీకరంబుగ సాంబశివు నీదలంచి। ప్రాకటభక్తితో పార్వతీ బాగడి। సంపూర్ణ చంద్రుని సమమైన మోము। యింపుగా భూతి రేఖ వ్పడ దీర్చి। కుంకుమార్కు తల బలారమరుగా బేటి। పొంకమౌ పాపట పాసగం గదీర్చి। శిరమునమితెంపు శేషభూషణము। లరుదుగా శోభిల్లు నపూసమమైన। జడకుట్టిసీమపై చిందులు ద్రొక్క। కడు వేడ్క శబ్బెంపు గబ్బి గుబ్బలకు। హర్షమిచ్చినరీతి హాటకమిళిత। వరమణి భూషణావళులు శోభిల్ల। కరములరత్నకంకణములు మెలగ। హరిమధ్యమున దాబుల మరికె మీర। పదమున గజ్జలు పలుమారు ద్రోయ

కదనిసఖీమణులుకూడనీయమునుగను। తనుగొల్పి రాగనుదను జేశుడైన ।కనకకశ్య
పుడిదగ్గిరికు వేగమున - పసిబూని ప్రహ్లాదు పాలించు దేవ। యనిపలుకుచును
సుశీలాదేవివచ్చె॥ దరువు- ఆదితాళము.

యింమహిమ్నోమవో యమ్మలాలా. యింమహిమ్నోమవో యమ్మలారా
నాంమహి హేమకశ్యపునియింతినైన దాననే వోకొమ్మలారా॥ ౧
కోరెకమీరదితికి పెద్దకోడలైన దాననే వోకొమ్మలారా॥ ౨
శీలులైనవారిలో సుశీలాయందురెనాపేరు కొమ్మలారా ౩
కన్నులారా ప్రహ్లాదునికన్నతల్లినమ్మనేవోకొమ్మలారా॥ ౪
గరుడాద్రివాసునిసఖుకరుణకల్గిన దాననేవోకొమ్మలారా॥ ౫

దరువు-ఆదితాళం-శంకరాభరణము-

భళిభళి రేభళి రేశాబాసని - అళికులనిభ వేణిహంసగమనవచ్చె॥ భ॥ ఘలుకుముకురబెట్టి బెళుకుసొమ్ములుబెట్టి ఝళిపించెజడలనుసభలోకివచ్చినిలచె॥ భ॥ ౨ ॥ అళికులవేణిఅంబుజపాణి బలమైనహిరణ్యకశపునిరాణివచ్చె॥ భ॥ ౩॥ అండములేలేటి అసురునిసుతుడవై కుంతవాసునికోరి చదువుటవిని॥ భ

సుశీలాదేవివచనము-ద్విపద-మాళవిరాగము.

ఓ రాక్షసేశ్వర వో ప్రాణనాథ। వో రాజరాజేంద్ర వోదయాసాంద్ర నీ పాదపద్మంబు నెరనంమినాను। నాపట్లకరుణించినామన్వివినుము। కరుణాపయోనిధీకమనీయరూప నిరుపమమాద్భుత నేత్రనిమలగాత్ర। దనుజకులాధీశ తరణిసంకాశ।కనకకశ్యపనన్నుకరుణించుమిపుడు॥

ఓ ప్రాణనాథా- ఓదయానిధే పరమపురుషా ఓదానవేంద్రా

హిరణ్యకశిపువచనము.

క॥ ఓలలనానీవిచటికి।యేలక నేతెంచినావుహితమతితోడన్। బాలన్ తెలియగబలుకవే। బాళింబలహంసపద్మదళాక్షీ॥

వ॥ వినవే ప్రాణనాయకి యెందునిమిత్యార్థన్ మిచటికివచ్చినావు సవిస్తారముగాజెప్పవే॥ సుశీల హిరణ్యకశిపులసంవాదము-

దరువు-ఆటతాళం-హుసేనిరాగము.

సు॥ దానవేశ్వర నేడుదయతోడనామనవిమానసమునందుమకుకవధీర॥ హి॥ మకుకవపనులకుమికిలిరమణింపు వెకరూసమైతేను వేధింతునే దరి॥ ౨॥ సు॥ మొనరెవ్వరిలనీకునిజముగనైదైత్యేంద్ర ముదమునబ్రోవుమీముద్దు తనయునీ। ౩॥ హి॥ ముద్దుతనయుడయితే ముదితరోసత్రుని తద్దయువేడునే దైత్యసంహరుడమ్ము॥ స॥ దౌర్భ్యముచేరుపుండలచెనచునాని శౌర్యులజాత్రం పిబంపతగునా॥ ౫ ॥ హి॥ తెగదటివాధుమున తనయుమనిజమైన పగవానిబో

గడిచెమనవాడా॥౭॥సు॥ పగవాడౌటకువాడే పాటినియెదుట తెగఁబోడఁజల
దింకర్థిని విక్రముని హి॥ ౮॥ విక్రమమునవాని వేధింపదలతునే శుక్రాచార్యుల
మాటజులకనజేసెనే॥ ౯॥ సు॥ చులకనజేసినసుద్దులు వదినుంచి సరిగాయింత
హారము పాలింపవలదు॥౯॥ హి॥ వలననొప్పుశౌరినిఁ దెలంచి నాపేరుపలక
కుండిపవాని ప్రాణముదీతు॥ ౧౦॥ సు॥ [illegible] ముదీసి తేపలుక నాబాలుడు ఆద
రించి చెప్పింపరాదా॥ ౧౧॥ హి॥ చెప్పించేటందుకు శక్యముగాదింక దండించే
టందుకు దయుర్భ్యవంతుండె॥౧౨॥ (హిరణ్యకశిపునివచనము,

వ॥ వింటివా ప్రాణనాయకి నీముద్దుతనయుండైన ప్రహ్లాదునిచేత నా
పేరుచదివించు చదవకపోతే లెస్సశిక్షించెదనని చెప్పవే ప్రాణనాయకి॥

సుశీలాదేవివచనము. అలాగే చెప్పేనయ్యా దానవేంద్రా॥

క॥ వోసఖియావినవేయిపుడుక౯ । నాసుతుప్రహ్లాదువిలుదనయగుణశీ
లుక౯। భాసురముగరమ్మనుదం। హాసముఖినీలవేణియంబుజపాణీ॥

వ॥ వినవే నోసఖీమణి నాముద్దుకుమారకంఠీరవుండయిన ప్రహ్లాదుడు
యెందున్నాడో తోడుకరావె సఖీమణీ॥ (సఖివచనము

అలాగే తోడుకవచ్చేనమ్మా తల్లీ సుశీలా॥

క॥ రావయ్యా ప్రహ్లాదా। వేవేగ సుశీలకడకు వేడుకలలర౯। గోవిందను
తసంభావిత। పావనసుతచక్రవర్తి పావనమూర్తీ॥

వ॥ వినవయ్యా ప్రహ్లాదా మీతల్లియైన సుశీలాదేవి నిన్నుశీఘ్రముగాతో
డుకొనిరమ్మనెను పోదాము రావన్నా ప్రహ్లాదా॥ (ప్రహ్లాదునివచనము

వ॥ అలాగేపోదాము రావమ్మా సఖీమణీ॥

గీ॥ శరణమమ్మాయిందుశక్రారిరాణి । శరణమననుగన్నసౌందర
శాలి। ధరణిలోవెలసినదనుజునికొమ్మ। శరణునీకుసుశీలశరణముశరణు॥

వందనమ్మాతల్లి వందనమ్మాసుశీల వరగుణశీలా వందనమ్ముసద
యానిధె వందనముసురేంద్రుకొమ్మ వందనమ్మమ్మా॥

వ॥ పదివేలవందనములమ్మాతల్లిసుశీలా॥

సుశీలాదేవివచనము.

క॥ వర్ధిలువర్ధిలుబాలా। వర్ధిలువర్ధిలుచాలవరగుణశీలా । వర్ధిలువర్ధిలు
మాతుల। వర్ధనప్రహ్లాదతనయ వర్ధిలవయ్యా॥

పుత్రపౌత్రాభివృద్ధిగా చిరాయువుగా వర్ధిల్లురా కుమారా॥

ప్రహ్లాదునివచనము.

క॥ పనిబూనియిందువచ్చిన । పనియేమో చెప్పవమ్మ బంగరుబొమ్మా
తనయా చెప్పెదవినుమున। దనుజేంద్రుసత్కీర్తిబాగ దుశ్శద్దయు వేడ్క౯॥

సుశీలాదేవివచనము,

వ॥ వినరావోరికుమారామీతండ్రియైనదానవేంద్రునింబొగడినన్నురక్షించ.రావోరి॥

ప్రహ్లాదునివచనము.

అలాగున్ననే- దీనదయాళో.భక్తపాలన - శ్రీమన్నారాయణాయనిచదివినానమ్మాసుశీలా॥

సుశీలాదేవివచనము- అట్లనిచదువవద్దురాకుమారా.

ప్రహ్లాదునివచనము-శార్దూలము-దరువు-రేగుప్తిరాగము

అమ్మాశ్రీహరిపాదపద్మములసేవానందులెవ్వారికిన్ । పేర్మింవెరోకనామచింతన మతిప్రీతిన్ పఠింపరే । తమ్ముల్ దాము సుఖింపుచుండుగల దేతద్వ్యజ్ఞులెవ్వారు। లేరమ్మాహరినీలసాగరుడమ్మా।కలుషముతొలగునమ్మా యీపలుకునిజమమ్మా । పంపినవేడుకసమ్మతిమీరనిజంబుశౌరిచరణములుగొల్వసుఖంబులుగల్గుగదమ్మా॥

సుశీలాదేవివచనము-

వోరిముద్దుకుమార నావచనముల్ సుత్సాహతంబింటివా ధీరుండైన హిరణ్యకశిపునిం దీవించి రక్షించురా మేరంమీరుట భావ్యమా వలదురా మేలెంచి నామాటగైకోర కోటిమన్మథాకారా కాంచనశైలధీరా నవమోహనశృంగారా శరనిధిగంభీర దనుజపరివారదయార సపూరవెడుకలు మీర శుభముగైకోరా॥

ప్రహ్లాదునివచనము.

అమ్మానీపదమానతథ్యముగనాయాంతర్యమున్ ప్రాంశముల్ । సమ్మోదంబునచక్రిచింతనసుధాసారంబుఘోరంబుగా । నెమ్మిన్ గ్రోలగమాననెన్నివగలన్నివెంతబోధించినా సమ్మతముగప్రేమగమ్మనీకిదిగో ప్రమోకేరనమ్మా ముమ్మాటికి।యిమ్మహజల్లనమ్మరాదుభవమ్ముపొమ్ముపొమ్ముసిజమ్ముగసమ్మతముగప్రేమగమ్మ॥

సుశీలాదేవివచనము.

ఔరా యెరుకుమారువావిను।ప్రహ్లాదాఖ్యరక్షఃకులా । బారంబారగ సేయగాదగదు రాసభ్యుల్మెంసెంతురా । శౌరింగోరుటమానరాదనుజరాజ్యశ్రీప్రభావంబు గైకోరాహాటకశైలధీరా । సద్గుణాలంకారా సుందరాతీతాకారా । హరకీటున్ గలసువారిపదవి వెమాహుగోరినివారిమతముచేకోరా హాటకశైలధీరా॥

ప్రహ్లాదునివచనము.

యేలానన్నిటుపారెపారెకునుదైత్యాధిపునామంబేబల్ । షేలంచుబలెవుంట్లమీయనిన నామీదగటాక్షించిరన్। బాలించేపరమాత్ముగొల్చెదను నీపాదంబుపైయానను । శ్రీలాసౌందర్యగుణశీలాహాటకవర్ణచేలా। సన్మునిసుశీలా। భూషితవైకుంఠులవ। నంజమ్మాపాలునిగొల్వవిశాలసుఖములనుబాలగొనమ్మసుశీలా॥

సుశీలాదేవివచనము-ద్విపద.

ఏలరా ప్రహ్లాద యిటువంటి చలము నీకేలరా బాలుఁడా యీచలము వద్దు పుత్రుఁడా పసిబాల బుద్ధినీవుండు । శత్రులనామంబు సాధించవద్దు తండ్రి మాటలు నీవు దాటు దోషమని పుండరీకాక్షుఁ బొగడంగవద్దు । కటకటా అగచాట్లు కన్నులఁ జూడ । నిటువలెహాటము చెల్లించగవద్దు । మౌనముగానుండుము వదినీకేల । దానవేంద్రుని మాటలెగ నమ్మినుండువు । కానివానితో నింతకై క్రియాంబేల । నేను చెప్పిన బుద్ధి నిమువినుంచు॥

వ॥ వినరా హరికుమారా సంతోషకరం చేత దానవేంద్రునికీర్తి కెక్కఁ బోఁగఁడరా కుమారా॥

ప్రహ్లాదునివచనము॥

సీ॥ అంబరో వినుము నీకడమ్మెల్ల నేలనే నమ్మితి నఖిలాండనాథునేను। శుక్రగురువులు నన్ను సొంపుగా జదివింప చక్రహస్తు పేరు చదివినాడ పరనామమేను నన్నువటి యుంపుమన గాను స్థిరముగా హరియని చదివినాను। తండ్రి నన్ను బిలచి తనపేరుచదువుమనక కుండలాభరణుని గోరినాను। యాలనే వట్టి భ్రమలు నీకేలనమ్మ। చాల గా శ్రీహరిని గోరి చదివినాను। చిన్నవాడని నీవు చింతింపవలవదంబ। రమణ నన్నేలు నారాయణుండు॥

సంశీలాదేవివచనము కం॥ దాధాజాలు- రేసుప్తిరాగము

ఛట్టించితండివలదని । డిట్టకనంబున నంవిష్ణుదేవుఁడటంచున్ । వట్టిభ్రమలేలబుట్టైను । కట్టానానోముఫలముగదరా కుమారా నివలబుద్ధిగలవదేరా । మదిమదినుండెడు దుర్మదమున । రాజ్యసంపదలకు దూరమైనవలవయ్యె యోగదరా॥

ప్రహ్లాదునివచనము.

జననీ శ్రీహరిపదయుగ । వనజంబులు నమ్మికొలుచువారికి రాజ్యంబును తుచ్ఛసంఖము లేటికి । జననీదవనియుక్తులిట్టు పలుకఁగ మేలా యీరకెనాతో వాదుని కేల । జలజభావదిసిజ రులికునైనా తెలియఁగరానట్టి దేవుని చులకఁగ పలుకఁగ మేలా

సంశీలాదేవివచనము.

వాత్రీ వినుము ప్రహ్లాదుండ। శత్రులనామంబు నీవు సాధించకుమి। ధాత్రిని మేటికి చలములు । పుత్రుఁడనా మాటవింటె పుణ్యమగలుగు నీకును రాజ్యచిహ్నెలెగల్గు। చిన్నవాడని నేను మెన్నో వ్రతములు జేసి కన్నతండ్రి నీయన్న బుద్ధులు వింటె। పుణ్యమగలుగు॥

ప్రహ్లాదునివచనము.

అంబరో వినునా మాటలు యిమ్మహిభువనముల నెల్ల నేలిన దేవుఁ బ్రహ్మేంద్రాదులుగొల్తురు । నమ్మినవాండ్లను బ్రోచు నారాయణుండై శ్రీనారినామ హారాయణుడైనారదముని స్తుతులు క్షీరాబ్ధిశయనుని కోఁయున్నవారికో కోటిలీడే స్వనునారాయణుడే॥

సంశీలాదేవివచనము.

క॥ గురుశుక్రాచార్యులవా । రెరుగించిన చదువుచెప్పవినక నువ్వుఁ ని

తతము శ్రీహరినామము । హరియని చదివేదనీకు అహితమాయెనా । హరియనేదీ హితముగాదన్నా నెవరుగ నీకెంద్రీ నన్నా చదువు మ్మనగ వనజాక్షుడను పేర గ్రహించి చదివేది అహితమాయెనా॥ ప్రహ్లాదునివచనము-

క॥ మొక్కడి గురువులు వారొక । రకముగ చెప్పినవని నన్నా వ్రాయి మని నిరీగా। చక్కగ హరియని చదివితే। గ్రక్కున మోక్షంబులిచ్చు గదవమ్మ వినవె। వానిడిచి త్రగించుకొని వెసతతము శ్రీహరిధ్యానము చేసితే పతితులైన ముక్తిపావనులను జేసుగదమ్మవినవె॥ సుశీలాదేవివచనము.

క॥ బాలా నేనినునంబుయుంటిగదరా పంతంబు చేసేవురా। చాలాపెనకుంటు పలుకు మన శ్రీస్వామిని పటింపంగనీకేల । అతనీలోవా జేల జెప్పినవి జూనవేలా । మాటము జేయ మేలా మేటిమీగా ఘనివిసేలు దువసగను అంబుమా గదుని న్నా కోరియు ఏమి జేలా అతని వాదు రయేలా॥

ప్రహ్లాదునివచనము॥ ద్విపదార్థకం- రేగుప్తిరాగము॥

తల్లినీవింకేమితగవు జెప్పినను । మొల్లము గాపెందు మోహాన గాస్త్రి, రాక్షసేంద్రుని పేరువ్రాసి చదివినను। మోక్షము లేదంచు మదిశరో దెలిసి। కైవల్య పంపాదము గావలసి। పదునాల్గు భువనముల్ పాదించె సదయుని పదములిప్పుడ గాబట్టి సేవింతు నేముదిత॥ సుశీలాదేవివచనము.

తనయుడ ప్రహ్లాద దయయింత లేక । పనిబూని నామాట పాటింపకెట్టి మీ-అరుదైన యట్టిదివ్యజ్ఞానములను । పరికించుటకు జాలిపనిబూని నీవు పాలెకు నాతోడ నాటి బలేడు వు । నెవరింతయును లేక గొనకొని నీవు। మనవాలకించవు ము దిపించుకై నా పనిబూని నీవు॥

కరమొప్ప సద్భ్రూషునత ప్రార్థించి పరశక్తి మొప్పించి వరముచే కొంటిరుపమానం నై విన్న సూనసిగ । పరగగ నేకంటి భాసురముగను। సదుక్షి మనోల్లాసుని గాను । వాసిగ గజేంద్రవాసుని సఖుని విలాసము చేదర్హాసము సుబాసన్ను భాసురముగనూ-

వ॥ ఏని గావోరికుమారా ఓప్ప మోహిరణ్యకశ్యపాయ సిద్ధనివ్రాసి చదవ గాకు గా। ప్రహ్లాదునివచనము-

వ॥ అలాగే ఓన్న మో హిరణ్యకశ్యపాయనని పల్కెదెకాని యితరనామంబుపల్కెదిలేదమ్మా సుశీలా॥

సుశీలాదేవివచనము ద్విపద॥ మారువరాగము-

శివకేశవాక్షంబునుస్థిరముగాగల్గి .. నయముగా యీలాగున నడిపింపదగు నంద నాదుశిక్షణబూనుచు సేయుమదిం- చెదనశీతలశాత ప్రహ్లాద- అతనుజెప్పి నమాటలతిగడవకిప్పుడు - మాతిగల్గియోంసుమీ నహిలోగనతండ్రి- నేను పలికిన

మాటవినకుమిపుత్రుడు-అతడుజంపెనంబెహరిహేమిచేసు॥

సుశీలాప్రహ్లాదులసంవాదము-దరువు-అటతాళము-

సు॥ యేలరాప్రహ్లాదబాల। శీలమైనదైత్యకుల। శీలమువిడువకురా
యీ॥౧॥ప్ర॥ శీలమువిడువనెతల్లి। నీలమేఘశ్యామునీకు। లీలలీలలుమేలుగా॥
సు॥ నిన్నుతండ్రికరుణమీదా। పన్నగామికొంత్రినామం। పలికనన్నురక్షించుమిక
రా॥ప్ర॥౨॥నన్నుబ్రోచువాడుభక్తాపన్నరక్షకుడువాని। సన్నుతింపవేసన్ను
గా॥౩॥సు॥తల్లితండ్రిమాటమిర। పల్లవాధరభావ్యమాపొమొక్కబెగాకే
మ॥౪॥ప్ర॥ నామతల్లితండ్రులెవరు లోకనాయకుడైనసల్లోకుడేగతిగాకనుమ
॥సు॥ పుత్రుడనిమియ్యాళ్లనన। గోత్రమెఅభివృద్ధిజేసె। పాత్రుడనుదునుమి
ఁటిమి॥౬॥ప్ర॥ నీపుత్రుడెవ్వడిలను। పాపకటంబుగట్టిభ్రాంతులెయూరకెయు
న్నావె॥ ౭॥ అయ్యాయెయ్యానిర్మోహీ నీవుచేయిజెప్పినవినవు నీకువెర్రియెక్కడక
లైరా॥౮॥ ప్ర॥ నేనువెర్రినైతెనేమిచేప్రిమీరుగరుడగిరిధాముసకుబంటునే॥

సుశీలాదేవివచనము-

వ॥ వినరావత్సకుమారా నామాటలువిని ఓన్నమోహిరణ్యకశ్యపా
యనిసిద్ధమనిపల్కరావత్సకుమారా॥

ప్రహ్లాదునివచనము-

క॥తల్లినగరికిజనుమీ।పుల్లమురంజిల్లనైత్యుడుగ్రతననుచేమే। వల్లనుమ్మతి
గావించునా।పుల్లాబ్జదళాక్షిపరమపురుషుండుండన్॥

వ॥వినవమ్మాతల్లిసుశీలా ఓన్నమోనారాయణాయనివల్క దక్షాని
యితరనామంబులుపల్కదిలేదమ్మా నీనగరికిపోయిరావమ్మాసుశీలా॥

వ॥ అనినసుశీలాదేవి దానవేంద్రుని సన్నిధానంబుజేరి యిట్లనియె॥

సుశీలాదేవివచనము-

దరువు ఆదితాళము-పంతువరాళి-

ప్రాణనాథా పాలించుమగుణాడనికోపముసేయక - నాప్రాణనా
థపాలించు।౧। శూలికృపనుమనబాలుడైవెలసిన బాలవానిమెడసదయహృ
దయుడై॥ప్రా॥౨॥ చూడగనువెర్రివాడయియున్నాడు వెడిచూపులవానివేశ
సేయక॥ ప్రా॥౩॥ నయముగగరుడాద్రినాథుని సఖుతోడెదయజూడునిదయ
జూడకనా॥ప్రా॥౪॥

వ॥ వినవయ్యాదానవేంద్రా ప్రహ్లాదుడుచూడగావెర్రివాడయినాడు
వీనిసంరక్షణసేయవయ్యాస్వామీ॥ వ ॥ అనిననాహిరణ్యకశిపుండిట్లనియె -

హిరణ్యకశిపునివచనము-

ద్విపద॥ యేలనేపొరకు యేలనాగనీవు। బాలుప్రహ్లాదునిపాలింపు
మనుచు। వాదంబునసేయవలదేవావాడు। కోమలిమెవ్వరికొడుకనీకేల।మన

తనయుండయి తెమనమాటవినక । గొనకొనిసత్పులగొల్చు నెవాడు। వానికి
నీకింత వాంఛయేమిటికి। మానుము యబల యేమార్గమునైన । వుపవాసముల
బెట్టియురుశక్తి గొట్టి చపలాక్షి వానినేజంపుటనిజము॥

వ॥ వినవెనో భామాలలామా ప్రహ్లాదుని సకలమాయోపాయముల
చేతనన్నచంపెదెసిద్ధముమికనగరికిపోవే॥

అనిపల్కినసుశీలాదేవిమందిరంబు కేతెంచుచునిట్లనియె॥

సుశీలాదేవివచనము దర్వు-పున్నాగ-ఆది-

అయ్యో యయ్యో చంద్రశేఖరా । ఆబాలునిమీద చాలానెయ్యము మారహ
రయింకమునలేక । నిజతారారాతిబల్మి నేడు నయ్యో యయ్యో॥ ౧॥ సుతుడనినేయి
న్నాళ్ళుమనిమనస్సహించియుంటి॥ నయ్యోయయ్యో॥ ౨॥ నిమోహహైత్యునిచంపు
యీకమూకము నెజూడగలిగె॥ నయ్యోయయ్యో॥ యెంతైనానావలెనంభేదాము
దినవారలుగలరేనేడు॥ అయ్యోయయ్యో॥ ౩॥ కరుణతో నామాటవినక హరహరశిద్ధ
శివగరుడాద్రివాసునినమ్మి॥ అయ్యోయయ్యో॥ ౪॥

వ॥ అనిపలుకుచు సుశీలాదేవిమందిరంబున కేతెంచుచుండ పరిచారం
బులు ప్రహ్లాదునకిట్లనిరి॥

క॥ వినవయ్యా ప్రహ్లాదా। యనిమిషరిపుడిపుడు మందరాద్రియునుంచి
నినుపుడమిమీద ద్రొబ్బగ । పనిచినవచ్చితిమి వేగ పదయికగిరికిన్॥

వ॥ వినవయ్యా ప్రహ్లాదా ఓన్నమో హిరణ్యకశ్యపాయ సిద్ధమనిపలుకుమని
ట్లుపలకకుండినని న్నిదె మందరపర్వతం బెక్కించి దిగద్రోసెదమని పరిజనంబులు
ప్రహ్లాదుని మందరాచలం బెక్కింపుచుండు సమయంబున ప్రహ్లాదుండిట్లనియె॥

ప్రహ్లాదునివచనము దరువు అటతాళము.

మందరగిరినుంచి మహినిద్రొబ్బగా శ్రీనివాసా॥ దనుజబృందములున
న్నుపిలువగవచ్చిరి శ్రీనివాసా॥ ౧॥ బాలుడయితగోపాయముతెర్వుగ శ్రీనివా
సా। భక్తపాలసద్గుణజనోల్లాసకేశవశ్రీనివాసా॥ ౨॥ కంటకుడగుదనుజకంఠి
రవుడు శ్రీనివాసా। కింపెహింసలుసేయగడగిద్రొబ్బించిరి శ్రీనివాసా॥ ౩॥ భాశి
సురగరుడాద్రివాసా శ్రీహరే శ్రీనివాసా । దరహాసముఖజనోల్లాసకేశవ శ్రీని॥

భటులవచనము.

అట్లనతగదు ఓంనమో హిరణ్యకశ్యపాయ సిద్ధమనిపలుకవోయి
ప్రహ్లాదా- పలుకకపోతే మహాస్త్రశస్త్రములలో ప్రాబ్బేది నిశ్చయమని
తెలిసిపలుకవోయీ॥

ప్రహ్లాదునివచనము.

అట్లనతగదు ఓంనమోనారాయణాయ యనిపలికెదం రావోరి॥

స్తోత్రం॥ హరే ఓంనమోనారాయణా శ్రీపదకమలాంబకోటి బ్రంహాం

డనాయకా ఆదిమధ్యాంతరహితా అనంతావతారా అచ్యుతానంతా అనాథరక్షకా ఆపద్బాంధవా ఇక్ష్వాకు వంశాబ్ధిచంద్రా యిందిరామనకమలేందిందిరా యినకులాగ్రణి యిందీవరదళనయనా వుపేంద్రా వుగ్రావతారా ఊర్వశినాట్యానుమోదా ఊర్ధ్వలోక పాతాళాది చతుర్దశభువనస్థిత మునిజనవంద్యా రూపవిభవలావణ్యా రుక్మిణీమనోహరా యేకాదశి వ్రతనిష్ఠా గరిష్ఠా యేకాంత సేవానుమోద ఓంకారరూపా కపటనాటకా కలుషభంజనా కమలనయనా కమలామనోహరా కరుణాపయోనిధే· కంసాసురశిక్షా ఖేచరాదిదుష్టరాక్షససంహారా గజరాజవరదా ఖట్వాంగధరదా కమనీయరూపా చారుమకుటా చంద్రవంశోద్భవా జలజనయనా ఝుణఝుణత్కారనూపురా జంభారివినుతా మార్తాండతేజా తాటకీప్రాణాపహారా తరుణీకులోత్తంసా తామరసగర్భాద శరధనందనా దశావతారా ధరణీధరా ధర్మచరితా ధనదానమోదా నారదవర్ణ్య నవనీతచోరా నవ్యభూషణా నారాయణా నరసింహరూపా నగరాజమందిరా పరమపురుషా హరే కోదండదీక్షాగురో గోవింద గోపాలా గోకులసంచారా హరేమాంరక్ష దీనజనసంరక్ష పుండరీకాక్ష శ్రీమ లక్ష్మీనృసింహా రక్షమాంరక్ష మమదేహికరావలంబం॥

భటులవచనము॥ అట్లనబడు ఓంనమో హిరణ్యకశ్యపాయ సిద్ధమని పలికితేనేసరి లేకపోతే యీమందరపర్వతంనుంచి ద్రోస్బేదేసిద్ధమని తెలిసిపలుకవోయీప్రహ్లాద॥

ప్రహ్లాదునివచనము-ద్విపద- అసావేరిరాగము.

శ్రీరమాలోలయాశ్రితజనపాల।నీరధిగంభీరనీలాలాకార। కారుణ్యరసపూరకలుషనివార।వారణభయహర వైరిసంహార। ధారాధరశ్యామదానవభీమ। భీమవందితవామభృగుమతకామ। కామజనకరామగరుడాద్రిధామ। క్రూరదైత్యాదిబాధాకృత్యంబులను। వోర్వలేకనునేనుల్లంబునందు। నీపదద్వయవరనీరజంబులను। యేపట్లనెరంచు। నింతియేకాని। కాపాడవయ్యాయోగజరావరద। ముక్తిదాయకజగన్మోహనాకార రక్షించేవన్నేలురక్షోవిదార। యితరులెవ్వరులేరుయిదినిశ్చయంబుగతిని వెయనుచు నికరముగభజింతు। భక్తలవత్సలభూరిభవరోదవైద్య।ముక్తిదాయకజగన్మోహనరూప్యయోదీనసంరక్షయోపంకజాక్ష। యోదుజనవిపక్షయోజగద్రక్షరావయ్యాగోవిందరాచిదానంద। రావయ్యామాధవారారనాతంద్రి॥

వ॥ రావయ్యా నన్నురక్షింపనరహరిమారే దీనదయాళో శ్రీపదచలాండకోటి బ్రహ్మాండనాయకా నారాయణా అనాదకాసాయుతరనామ

బుబలేక యీశేవయ్యా మంత్రిశేఖరులారా॥ మంత్రులవచనము.

అల్లంతగదు ఓ నమోహిరణ్యకశ్యపాయ సిద్ధమని పలుకవోయీ స్వామిప్రహ్లాదా॥ ప్రహ్లాదునివచనము.

దండకం-అసావేరి.

శ్రీమద్రమామానినీమానినీమానసాంభోజ మిత్రా మునిస్తోత్రపాత్రలసత్ స్వైసుగాత్రా విశాలాబ్జనేత్రా సుచారిత్ర మూర్తియా కీర్తనేప్రస్తుతింజేసి మోదంబునుందక ఖేదంబువారించి ఖేదంబుగాజూంగనే డునీదైకృపం జూడుమో దేవదేవేశ వోపావనాకార వోసింధుగంభీర వోమందరోద్ధార నారాయణా అతఃరక్షామణిభక్తచింతామణీ బాలుడైబాలనివాడ నౌనన్ను కోపాన యీశైలమెక్కించి ద్రోబ్బంగబల్ రకకాసుల్బంపిరో పాధురక్షా కటాక్షించిరక్షింపవే శౌరిగోవింద గోపాలవిష్ణోహృషీకేశదామోదరా పద్మనాభాచ్యుతానంతరూపా నమస్తేనమస్తేనమః॥

వ॥ హా రేవోం నమోనారాయణాదీనదయాళో పద్మనాభా॥

దరువు - ఆదితాళము.

కరుణాంబుధికమలాప్తకమలారుణ మూర్తే । పరిపాలయగరుడాచలశశిభాసకరనయనా॥ ౧॥ పురుషోత్తమ భువనావనపురుహూతవినుత మాం । పరిపాలయగరుడాచలనరకేసరిరూపా॥ ౨॥ గరుడధ్వజకమలోదర కనకాంబరధరమాం । పరిపాలయగరుడాచలవరకేసరి రూపా । ౩॥ గురు రంజన కురుభంజన కుముదస్తుత హరిమాం ఉరగాధిపశయనాచ్యుత ధర ధరనారి మాం॥ ౪॥

వ॥ హా రేదీనదయాళో నారాయణా యని యివ్విధంబు నుతింపుచున్నిర్భయుండై వెలుంగుచున్న ప్రహ్లాదుంజూచి భటులెల్లవిస్మయంబు నొందుచు హిరణ్యకశిపుకడకుంజేరియిట్లనిరి॥ భటులవచనము.

గీ॥ అసురనాయకప్రహ్లాదుననమరనివుడు । మందరాద్రిమెక్కించి మహినిడొడ్డ। చరులోపలద్రోబ్బిచచావులేక। దనరుచున్నాడు రవితయ దార్ఢమున నా॥ వ॥ వినవయ్యా దానవేంద్రా ప్రహ్లాదుని మందరాచలంబుమీదనుండిద్రోసినను చావులేక కోటిసూర్యప్రకాశముగా వెలుగుచున్నాడయ్యా స్వామీ॥

హిరణ్యకశిపునివచనము- దరువు- ఆదితాళము.

యేమి సేతునీనిజంపనెన్నెన్నో యత్నములభాధావేసారు జేసిన వాడువెరవదునా పేరంటేనుమనడు॥ యే॥ మడుగుదను మెక్కించి మేదిని పై ద్రోబ్బనోటనువాడు ప్రృథక్ఖింతైనవిడవాడు॥ యే॥ ౨॥ భూరగజముచేద్రోక్కించిఘోరదుష్కరకింపసన్నదూరాడుపరుల జేరడు॥ యే॥ ౩॥ మందరాచల

మునుంచి కుహోనిదోడ్డదరుల ద్రొబ్బికండాడుభీతింతైనజండాడు ॥ వే ॥ ౪॥
కడగి కాలయముని భాధకయినతనసూనయింతయిన ఝుడియుడు నాపేరంటె
నువువాడు ॥ వే ॥ పొంకముగనున్నాడుగరుడాద్రివిభునికివెమారు కింకరుడై- అసహాయనిశ్శంకుడై॥ వే॥ ౬॥

క॥ యీమాడిగానున్న వానికి। యేమికసేయంగవచ్చునింక్కనమీరుక్। వేమారువిషధారలచేపాములగరపించివానిబాధింపరయా॥

గారడీలువచ్చుట ॥ క ॥ చంకలపాములబుట్టయుపొంకముగాజీగొవిబుర్రకరమునక్ వంకరపాగనుజుట్టుక । కింకరుడౌచునగ గారడీడేతెంచెక్॥

దరువు- ఆదితాళము- తోడిరాగము.

వచ్చేపాములజోగి - వైభవమీ వచ్చెపాములజోగి - వచ్చునిజీనగానిహో చుచుచుచుంటీని॥ వ॥ ౧॥ చంకపాములబుట్ట బెట్టుకతలను - వంకరపాకజుట్టి బింకముగాగద్దఈ కెలు. తలనుజుట్టి ॥ వ ॥ వారజూళ్లలజూచుచు । కూర్చుండి పలుమారుపైకిలేచుచూకోరమీసముదిద్దుకొంటూగంభీరుండై ॥ వ ॥ కన్ను లిప్పిగ పృదుసభలనట్టెగాంచి హెచ్చరింపుచు - పన్నగసముదయము బట్టుకొనుచువేడ్క॥వ॥౪॥ వైనతేయాద్రీశునిదాసుడయినమానిమునోల్లాసుని- పూనికెంపలు సేయుబుద్ధిగలిగినవేడ్క॥వ॥ కట్టికవానివచనము-

ఓరీ గారడి యేదేశమునుంచివచ్చినావో చెప్పరావోరి॥

గారడివానివచనము. అలాగే చెప్పేనయ్యాకట్టికసామి

అంగ వంగ కళింగ కాశ్మీర కాంభోజ - కుకుర - కొంకణ టెంకణ - మొదలయినచెప్పన్న దేశంబులనెరుంగుదునోయీకట్టికసామీ॥

కట్టికవానివచనము-

ఓరీగారడీ। యిన్నిదేశాలుచూచినవాడవునీకేమివిద్యలువచ్చునో। చెప్పరావోరి॥ గారడివానివచనము.

అగ్నిస్తంభన-జలస్తంభన-వాయుస్తంభన-ఖడ్గస్తంభన- ఆకర్షణ- ఉచ్చాటన - యింద్రజాల - మహేంద్రజాల - మణిమంత్ర - మణితంత్రసిద్ధక్రియ- నాధుక్రియ- పరకాయ- ప్రవేశంబుమొదలయిన చౌషష్టివిద్యలనెరుంగుదునోయికట్టికసామి॥ కట్టికవానివచనము.

యిన్నివిద్యలు నేర్చినవాడవునరె మాదొరయైన దానవేంద్రునిసన్నిధానమునకువచ్చెదేమిరాగారడి॥ గారడివానివచనము.

అలాగేవచ్చేనయ్యాకట్టికసామి, దరువు-ఆదితాళం-నాదనామక్రియ.

వినరా దానవేంద్రమా విద్యచూడుమిఅహోరాదవుడయినసుసమస్తర్ద దులుతెచ్చినానుచూడుమిదిగో॥వి॥౧॥ సర్పములకుకట్టకట్టెనేర్పు తెల్లమెరుంగు

దను। హోరప్పమీరయిరని పనుజగూర్వడా చేగూర్వడా హిరా॥వి॥౨॥ కంచిమొదలగుపురములు పాలించు రాజుల కెల్లను। వంచికు శాలు జేసిమించి వచ్చినాను చూడుము॥వి॥౩॥ అద్రులకు మేరుమైనగరుండాద్రి కేగవేటకునుబల్బ్బ। ద్రమైనక్రియలు జై స్తిపార్థివేంద్ర చూడుమహిరా॥

వ॥ ఆహాస్వామి దానవేంద్రా నన్నుపిలుపించిన కార్యార్థమేమో జెప్పవయ్యా॥

హిరణ్యకశిపునివచనము.

క॥ రారావోరి గారడి। కోరామేర్పిరందు గొబ్బున నిపుడున్ సారెకు తనయుని చేతను। పేరుంజదవించవర్మ్యభీకరముదవన్॥

వ॥ వినరావోరి గారడీ యీబాలుడయిన ప్రహ్లాదుని చేత నా పేరుంచదివించుచదవకబోతే మహావిషముగల కర్కోటకుని చేత కరపించరా వోరి॥

గారడివానివచనము॥ అలాగే కరిపించేనయ్యా స్వామీ దానవేంద్రా॥

గారడి- ప్రహ్లాదుని సంవాదము.

దరువు-ఆదితాళము- సౌరాష్ట్రరాగము.

గా॥ బాలరా రాభూపాలుడు నిన్ను బాధింపననుబంపెను॥ బా॥౧॥ ప్ర॥ నన్ను బాధింపనీ వెంతటివాడవు। నీకన్న హెచ్చునకోరా గారడీ॥ ౨॥ గా॥ హెచ్చుతనమున వెంచ వెంతటివాడవు పచ్చని పాముల చేగరపింతు॥ ౩॥ ప్ర॥ పచ్చని పాములు పసిరికె పాములు ఇచ్చెవ్వరికి కరచినిరా॥ గా॥ క్రొవ్విన శేషుని గొబ్బున విడిచి తేనిప్పటిల్లగ నేడు చూడుము బాల॥ ౪॥ ప్ర॥ శేషునిరూపము చెలగిధరించిన శేషుని యెరుగుదు గారడి। ౫॥ గా॥ నాగుల విడిచిన నధిక మోదము నినుబాగుగ గంపింతు బాల॥ ౬॥ ప్ర॥ నాగులు విడిచి తే నా కేమిరా భయము నాగాంతకు సేవింతు గా॥ ౭॥ గా॥ కర్కోటకుని దెగరపించేరా నిన్నుకూర్కొవా డెవ్వడురా బాల॥ ౯॥ ప్ర॥ కర్కోటకుని బట్టి ఖండలు తినువాడు అరుణుని సారధీకొమరుడు॥ ౧౦॥ గా॥ కాళింగుని చేగరపించెద నిన్ను కాచెవాడెవ్వడురా బాల॥ ౧౧॥ ప్ర॥ కాళింగుని బట్టి గర్వభంగించిన కాళింగపతి నేనమ్మితి॥ ౧౨॥ గా॥ వాసుకి విడచి విరళశక్తిని బట్టి గాశిగావించెద చూడురా బాల॥ ౧౩॥ ప్ర॥ వాసుకి మందరవ గిరి చెంతను గాశిజెందిన వార్త వింటివా॥ ౧౪॥ గా॥ తక్షక దంష్ట్రానలము నినుబట్టి దగ్ధము జేసెను జూడు బాల॥ ౧౫॥ ప్ర॥ తక్షకుని బట్టి దగ్ధము జేసిన ధన్యుడు జనమేజయుడు గా॥ ౧౬॥ గా॥ అన్నిటికన్న యురవులు జెప్పేవు పన్నుగ విడచితి పాముల॥ ౧౭॥ ప్ర॥ పాముల విడచితే భయమేమిరా ఖగపర్వతనిలయుడే దిక్కురా॥

గారడీవానివచనము.

క॥ వినవయ్యా ప్రహ్లాదా। పనిబూని విషాగ్ని గల్గు పాముల జేతన్। నిను గఱపించెద నేటికి। వనజేంద్రునికి ర్తి బాగడు తద్దయు వేటన్॥

వ॥ వినవయ్యా ప్రహ్లాదా దానవేంద్రుని కీర్తిఁబొగడు పొగడక పోతెను మహావిషముగల కర్కోటకాది సర్పములచేత నిన్ను కరపింతుఁ జూడరా వోరి ప్రహ్లాదా॥

ప్రహ్లాదునివచనము.

క॥ నీవంటి జోగులెందరు। యీ కరకే తెంచి నన్ను యింత హింసల్గా। వించి మోసపోయిరి। నీ వేలఁ వచ్చినావు నిజూడఁ బోరా॥

గారడివానివచనము.

క॥ నీ చాదాసి యంటిపిని। నా చాలత్వంబు చూడఁ గలయువటంచుఁ। తోచిన పాముల విడిచెదఁ। రా చావ్ కనిన్ను బ్రోచెర తుడెవఁడో॥

వ॥ వినరా వోరి ప్రహ్లాదా నీవు దానవేంద్రుని కీర్తిఁ బొగడితే నేసరి లేక పోతె మహావిషముగల పాములచేత గరపించెద చూడరా వోరి అనుచు సర్పంబుల విడిచినా॥

ప్రహ్లాదునివచనము.

దరువు-అటతాళము-యెదుకులకాంభోజి.

పన్నగా నీపదపద్మము నమ్మితి పన్నగాశనా। ఆపన్నశరణ్యావో పావనాకార పన్నగాశనా। నీపాదపద్మము నెరనమ్మియున్నాను పన్నగాశనా పాములఁజంపినఁ పాలనసేయర పన్నగాశనా। పాపము లెరుంగను పవనమూర్తిఁ పన్నగాశనా। వాడు పాములఁదెచ్చినఁ బాధసేయఁగడగె పన్నగాశనా॥ప॥ పక్షికులాధిశ భక్తమనోల్లాస పన్నగాశనా। సుజవపక్షువైన తేహపాపవిమోచన పన్నగాశనా। ఉరగయక్షకింపురుషాదివందిత పన్నగాశనా। గరుడాద్రివాసనన్ను గావుబ్రోవు పన్నగాశనా॥

శ్లో॥ నారాయణపదాంభోజరధీకృతమహాభుజం। కశ్యపశ్యతనూజాతం వైనతేయం నమామ్యహం॥ కుందేందువిశదగ్రీవం ప్రసన్ననయనద్వయం రక్తవర్ణంవిశాలాంగం॥ వై॥ తృణీకృతేంద్రదంభోళి సర్వపక్షీంద్ర మవ్యయం। నిజకేంద్రసుతం దేవం॥ వై॥ గరుత్మాంతం మహాత్మానం కంజలోచనవాహనం। తృష్ణాభిలాషదాతారం॥ వై॥ భక్తావనమనోల్లాస మాశ్రితానాంసురద్రుమం। హిరణ్యగర్భసంస్తుతం॥ వై॥

ఉ॥ ఓ మహానీయరూప వినువుల్లమునం భజియించి వేడెదఁ। వేమరు గారడివాడు బహువేతలు నాయెడ సేయఁబూనినా। డామికనేమి సేతు మరి యిందుల కుంజను దెంచి దుష్టమౌ। పాములసంహరించినను పాలనసేయవె పన్నగాశనా॥ వ॥ హా కేశవన్నమో నారాయణా భక్తపాలనా దీనదయాళో యీ దుష్టమైన పాములసంహరించి నన్ను పాలనసేయవయ్యా మహానుభావా॥ వ॥ ఇవ్విధంబున వేడుచుండ నా పాములంతనశించెనంత ప్రహ్లాదుంజూచి గారడివాడిట్లనియె॥ గీ॥ పాములెల్లనశించుమాయె పాపనాస్తి [illegible] యివచ్చెదదయ యుంచుము వ్యాచరిప॥

ప్రహ్లాదునివచనము.

పోకపనియేమి సాములుపోయినట్టు డె నీకు పనియేమియిచ్చట నీవు పోరా॥ వినరా వోరిగారడీ సాములుపోయిన వెనుక నికడనేమి యున్నది పోయిరా రా గారడీ॥

అంతనా గారడివాడేగిన కట్టికవాడుదను జేంద్రుని సమీపంబున కేగియిట్లనియె

కట్టికవానివచనము॥ క॥ గారడివాడేగెనయా । ధీరునిదండించజాలు పృథబలుడీ కత్తి । మీరెసరిమావల్లను దీరదు కరుణాపయోధినిజవిరోధీ॥

వ॥ వినవయ్యా దానవేంద్రా గారడీవానిపని అంత గారడమైపోయె నింక నేమియాజ్ఞ చేయువలెనో ఆనతియ్యవయ్యా దానవేంద్రా॥

హిరణ్యకశిపునివచనము-ద్విపద-ఘంటా రాగము-

శివశివశంకర శ్రీసాంబమూర్తి। యావివేకుడయిన ప్రహ్లాదుడు నాకు యేల గల్గెనో మృత్యువిధికులదోహి। గాలనాశుతుడని సంతోషమునను। యుంటినే నన్నాళ్లు యుర్విలో నాకు । కంటకుండితడు గాకయింకెవరు। కనుగడలేదు యేకరణి సేయుదును । పనిబూని వానిపై పక్షంబు మాని। బాధబెట్టితి బహుభంగుల వాని మాధవునామంబు మరువకున్నాడు । నేజేయుబాధకునిల్గడు మహిమ। డే జీవజీవుని తెలువతోనితడు। పిలుపించరయ్యా గంభీరంబుగాను। కులదోహి ప్రహ్లాదుకొట్టిచంపగను.

వినరా వోరికట్టికవాడా మూఢుడయినప్రహ్లాదుడు నాయాజ్ఞమీరియున్నాడు వీనిహింసింపడమునకు యమధర్మరాజును పిలుచుకరారా వోరీ

యమధర్మరాజువచ్చుట.

దరువు-రూపకతాళము-

యమధర్మరాజువచ్చెను । హేమకశిపునిసముఖమునకు వేగమెరచ్చెను। దండాయుధము చేతబట్టుకొని। సోకిసోలుచు బ్రహ్మాండమయినను హింసమునెకి॥ యమ॥ గీరుగంధమక్షింతలు బెట్టి। నల్లనిపుట్టమూకాగ మునిం డారగాగట్టి॥ యమ॥ కేరికేరి నవ్వుకొంటును జీవులకుమృత్యువారమింతము తెన్నుకొంటును ॥ యమ-కింకరులిరుగడలను గొల్వబలొప్పంకముగ నిశ్చంతుడయి ప్రహ్లాదుగెల్వ- యమ- గరుడగితిన్నసింహాభక్తుని బాధలుజేయ ..ర మహామయినయుక్తిని-యమ॥

యమధర్మరాజువచనము-

క॥ దండము చండపరాక్రమ। దండనుసురగర్వహరణదైత్యాభరణా దండములోకభయంకరదండమురణరంగభీష్మదండము రాజా॥

హిరణ్యకశిపునివచనము-ద్విపద-అసావేరి రాగము.

వినరో యమధర్మని కదంబుగాను - తనయుప్రహ్లాదుని దండముకో

లను। బిలుకనంపితినిన్ను బ్రియముతోనపుడు। వలనొప్పనాపేరువర్ణించి పలుక। మనివానితో బలుకనటుబలుకకున్న। ఘనమైననీపరాక్రమమునుజూపిన।నీబాహుబలిమియునీశౌర్యగరిమ। యీబాలుజూపిమెప్పించిదైన। నాపేరుచదివించుమాటచదువకున్న। కోపించినరియనకుకలతజెంద।నివాశిక్షించినావాడనై యుండు।ప్రాణినినెప్పుడుపోషింతునిజము-

వ॥ వినవోయీ యమధర్మరాజా నాకొమారుడైన ప్రహ్లాదుని సన్నిధికిపోయి వోన్నమో హిరణ్యకశ్యపాయసిద్ధమని పలికించు పలుకకపోతెనీప్రభావమున్ను నీశౌర్యమున్ను నీపరాక్రమమున్ను నీబలమున్నుబాలునిమీనచూపి నిదండముచెకొట్టి నీపాశముచేతవేసి శూలము చేతపొడిచి జంపరావోరియమధర్మరాజా-

అనీచెప్పినయమధర్మరాజుప్రహ్లాదునిదగ్గిరకుబోయియిట్లనియె॥

యమునివచనము॥ గీ॥ బాలప్రహ్లాదకించిత్తుభయములేక। కనకకశ్యపుమాటలువినకనతని। కెదురుమాటాడవలరింకయెలమియిపుడు। యెదురుతిరిగితివేని నేనింకనోర్వ॥

వినరావోరిప్రహ్లాదా ఓన్నమోహిరణ్యకశ్యపాయ సిద్ధమని పలికితేనేసరి లేవట్టాయితే నాపాశానకట్టిశూలాన పొడిచి బాధించెదను చూచిచదవరావోరిప్రహ్లాదా- ప్రహ్లాదునివచనము.

దరువు-ఆదితాళము-అసావేరి.

నారాయణానిన్నునంమితినిజముగ- నన్నుబ్రోవవయ్యా-నీరజలోచన నిత్యనిరంజననీరధిగంభీరా నా॥

శ్రీదరాచ్యుతశ్రీనివాసా - హరేమాధవగోవిందాబాద్ధరూపగోధనసురపాలసా-ఫణిరాజవరశయనా॥ నా॥

యముడు కూరుడయి నెయ్యముడిగినన్ను - గమపింపుమవచ్చెకమలోదరానంకర్షణశుభకరగరుడాద్రివాసా॥ నా॥

ఓన్నమోనారాయణాదీనదయాళో॥

యమధర్మరాజుప్రహ్లాదులసంవాదము-

యమ॥ వోరిప్రహ్లాదవినర నొయ్యారముననీవుసారెకుబలెకవు యింతజంభమేమిరా- ప్ర॥ జంభము సాగదిచ్చట యాలవస్త్రీవి నేను డింబకుడనియెంతోధీరుడవై॥యుధీరుడయిన దనుజేశుని దేవుడనికొలువుయాజ్ఞ మీరవలదుమీరతేనమేలులేదే-ప్ర॥ మేలేమినీవిందె వచ్చిచాలదైత్యునిపేరువాలాయమునచదువమనీనవానిదలచరా-యమ॥ వానిదలచ నిన్నువిన్ను వరశక్తిపాశానగట్టిప్రాణినిబాధించెను మంచిబుద్ధినేర్చుకోరా-ప్ర॥ బుద్ధిగల్గిమాటలాడు పోకి

ల్లిపోవద్దు నిన్ను సిద్ధముగా గర్వమణతు చీపో రావోరి- య॥ ఛీయనిననబలేఁ-వృ
శ్చిఘ్రిచే నాదండమున వేయగ నీగర్వమెల్లనణతు నేచూడు- ప్ర॥ చూచేదియేమి
రావోరిదుర్బలా నామాటలాడెదవు పరియాచకమా హరిభక్తులపట్లను నీకు- య॥
హరిభక్తులనుచు మాధోరయా జ్ఞమీరేదేమి శ్రీగరుడాద్రివాసుడయిన నే వెర
తు నేమిరా॥

ప్రహ్లాదునివచనము.

క॥ వినరోరీయమధమునా । ఘనుడగు శ్రీహరియదర్కు-ఘనుఢౌ వేల్పుఁకొ
దను జేసుగొల్వమనిపం।నిను మెచ్చడు శౌరిహానినీకుఁగలుగుఁ॥

వినరావోరి యమధమరాజా పావనమైనటువంటి శ్రీమన్నారాయణు
మూర్తిని విడిచి రక్కసుని గొల్వమంటివి యిందువల్లనీకు హానిసిద్ధించును రా
యమధమరాజా॥

యమధర్మరాజువచనము-ద్విపద-

హానిగల్గునుయని నీవు నాతోను ॥ పూనిబలికి-తివీఁక బోనీక యింక న।ఘ
నపాశములఁజుట్టికదు వడిగదల । వేసిశూలంబులవెసగ్రుచ్చినిన్ను। భాదింతు
చూడరా పరమహాష్టమున । మేథావిహీనుడామెమెవ్వరనుచు। యెరుగయా
జగతిలో యమధర్మడనుచు। గురుతుగా నినుబట్టికొట్టెము చూడు॥

వినరావోరి ప్రహ్లాదనాకు హాని గల్గునని చెప్పితివీ అయినా చింతలే
దు యిప్పుడు నా పాశానగట్టి శూలాల వేసిబాధించెను- నిన్ను రక్షించేరతను
డెవ్వడో జూపరా ప్రహ్లాదా॥

ప్రహ్లాదునివచనము-

దరువు- అటతాళము-

హరిహరి శ్రీమన్నారాయణ మురహరభవహరముకుందవరదా-హ॥
మాధవా శ్రీమన్నారాయణా- బాద్ధరూపాచ్యుతభువన సంమోహనా-హ॥
యెరుగని బాలుని హింసలుజేసేరు - యురగశయనదయ యోచివను బ్రోవు-
హ॥ యెంతో వేడుక నీయమధర్ముడు వచ్చె - పంతము చేకాలపాశాన వేశెను-
హ॥ నేను శ్రీహరి పాదములనంమితి - హీనుని చేత నేహింసలుబడలేను-హ-ప
క్షివాహన భక్తసంరక్షణ, అక్షయపలదవిగత్నకంజాత- హ॥ హీనుడయుంట్టి
యముడు యెనుబోతు పైవచ్చి- తానుకరుణవిడిచి దగ్గిరనిలిచెను-హ॥ నిన్నెనం
మియున్నాడన య్యోపన్నగశయన ఆపన్నశరణ్యా - హరుంద్రవందితారుణ
నశిలోదవా-తుంద్రసంహారగరుడాద్రినివాసా॥

యమధర్మరాజువచనము.

గీ॥ వైరాగ్యమేఁను ఝుబ్రుడనీవు । మదముతో దనజిరాధు

నిదదవరాద । పాశములవేయ నీమీద పారలేదు । నిన్నుగెల్వనసాధ్యంబుని
మాకలాత్మా॥

విన రావోరి ప్రహ్లాదా నాపాశాలు నీమీద పారలేదు నేనుపోయి
చ్చేను చాలాదయావుంచవయ్యా ప్రహ్లాదా॥

ప్రహ్లాదునివచనము.

క॥ యమధర్మాకమునుగవని । భ్రమపూరహించేయమాని రాయని
కోరనైకై । ప్రమథేశుడునీగర్వము । సహియించిన తెరగుయింత శహాసమేని

వ ॥ అనిపలికిన భీతిల్లియమధర్మరాజు యథాస్థానంబుజేరినకట్టిక
వాడు దానవేంద్రుని సన్నిధానమునకుంబోయియిట్లనియె॥

గీ॥ రాక్షసేశ్వరయమధర్మరాజునేడు । ధీయుడైవచ్చిప్రహ్లాదు తెరవు
బోవ।జాలకను వేగతనపురికరిగెనింక । నేమిసేయగవలయునో నిశ్చయింపు॥

అనిన దానవేంద్రుండు సింహాసనంబుడిగ్గి ప్రహ్లాదుని గాంచియిట్లనియె॥

హిరణ్యకశిపునివచనము,

ద్విపద-రేగుప్తిరాగము.

చాలుడప్రహ్లాద భయభక్తిగలిగి । మేలైననాపేరు మెచ్చివ్రాసి । చదవ
రానిన్నింకజంపుటమాని। ముదమునరక్షింతుమురవైరిపేరు । వ్రాసిచదువుట
వీడ్వ్రాసినవిన్నా।గాసిగావించెదకరుణబోనాడి । మేలయింతహటంబు మా
లపింతోదనుజ।శీలమువిడిచివసిద్ధించుమేలు॥

విరవోరి కుమారా హర్షిత్తాపంబు వ్రాసిచదివితే హింసచేయక
సంరక్షణజేసెను చూచిచదవ కుమారా॥

ప్రహ్లాదునివచనము.

గీ ॥ దానవాగ్రణివినవయ్యా ధాత్రినేను । నమోనారాయణాయ
[redacted]నుచు । సిద్ధముగవ్రాసిపలేకాది బద్ధముగను । యితరనామంబుబ
లికనుయిదినిజంబు॥

వ ॥ వినవయ్యా దానవేంద్రా మారేవొన్నమో నారాయణా య
సిద్ధమనిపలేకను యితరనామంబులు పలకనయ్యా నాకేమి భయమయ్యా
స్వామీ దానవేంద్రా॥

దరువు-బెగడ-అటతాళము.

భయముగల్గునే హరిభక్తుడయిననాకు । దయలేకనీవెంతో దండన
జేసిన ॥ భ ॥ పోడిమిరక దయజూడక యిలనాడు మేడమీదనెక్కించి మేరి
పైత్రొబ్బ॥ భ॥ సంభసమునవరసభలనుతించి కరుణజూచకరిని దో

కీర్తించిన॥ భ॥ నందనుండని వాంఛతోఁ దగ జూడిక మందరగిరి నంచి మహిని ద్రొబ్బించిన॥ భ॥ ప్రేమ జూడదగిన నేమిమింతయు లేక వేమారు కడు దుష్ట పాములగఱపించిన॥ భ॥ నిరతము భక్తుల గరిమతో రక్షించు గరుడాచలేశుని కరుణగలిగిన నాకు॥ భ॥

వినవయ్యా దానవేంద్ర నీవు నాకనేక శ్రమలు జేయించితివి ఐనా చింత లేదు శ్రీమన్నారాయణమూర్తిని పొగడుదునే గాని యితర నామంబు పల్కెదిలేదయ్యా స్వామీ దానవేంద్రా॥

హిరణ్యకశిపుని వచనము॥

కందార్థం - మధ్యావతి రాగము.

సురలు దిక్పాలి వరగణా । సురులును గంధర్వపరులు సుందరులగు యీశ్వరులును సిద్ధులు సాధ్యుల। మరులును ఖేచరులు కిన్నరులు మొదలుగను । నా పేరంటే వెరతురు యిలను పురగ యక్ష కింపురుష విద్యాధర గరుడ నవగ్రహగణములాదిగ కిన్నరులు మొదలుగను॥

ప్రహ్లాదుని వచనము ద్విపద - దరువు.

వినవయ్యా యిందరి వెరపించినట్టి సరిగాని గుణమున్న జగతిని ఘనమౌ పరమపదవిమార్గము దక్కించుకొంత సారిగి తే మేలుగలుగును పావనసద్గురుని సత్కృపవల్లను సురులు కిన్నరులు ఖేచరులు విద్యాధరాసురుల పొందుట - యెకరూవ గాదు ముక్తిమార్గము నెరిగితే - మేలుగలుగును పావనసద్గురుని కృపవల్లను॥

వ॥ వినవయ్యా దానవేంద్రా ముక్తిమార్గము గాంచక విడిచి దుష్టమార్గము పట్టిన ఫల మేమయ్యా॥

హిరణ్యకశిపుని వచనము - కందార్థము - దరువు.

మెరుగుదు బ్రహ్మను రుద్రుని పొడగుదు కులశైలములను మెరుగుదును శరధుల్ । మెరుగుదు ధనదీశానుల । మెరుగనిదిక లేదు యేమి మెరు [illegible] చెప్పరనీ వెరిగినదికను । పురుహూతామరులచె పూజలు గైకొని పరశక్తి మించినవాడ నేనింకేమి మెరుగవలెను॥

వినరా ప్రహ్లాదుమతి దేవేంద్రాదులైన దేవతల చేత పూజలు గైకొన్నానని కనెరిగితే మో చెప్పరాదింక రా॥

ప్రహ్లాదుని వచనము - ద్విపదార్థం.

కులశైలములు సప్తకోటి భూస్థలిని । సోయగంబా చిన చోద్యంబులన్ని తెలుసునని తెలిసిని దివ్యమార్గంబు । తెలియగా లేవై తెలిసి దుష్టమార్గమున । లువగా లేవె తెలిసి । పలుమమి నీవు చేసిన ఘనులెల్ల జూడ । నిప్పులమూటలే గాని సప

మగుకార్యములునీవు తెలియగాలేనైతివి॥

వినవయ్యా దానవేంద్రా అచ్చటచ్చట జూచితేనందు వుండేటటువం టివినోదంబులు తెలుసునుగాని యిందుదుష్టమార్గంబులు గెల్వలేకపోతివి యిం దునఫలమేమయ్యా దానవేంద్రా॥

హిరణ్యకశిపువచనము- కందార్ధము- దరువు.

గెలిచితిసింద్రునిఁ ఖలుఁడ ౹ గెలిచితియముఁ రువరుణులు గెలిచితివాయు ల గెలిచితిధనధీశానుల౹ గెలిచితిమోరి చిన్న గెలిచేటవాఁడు౹ చూడగభూతము నలేడు ౹ బలశౌర్యముఖ్యదుర్బలగర్వమణచి ౹ బలవంతుడను ఖ్యాతిబొగితి ములోన గెలిచేటలవాఁడు

క॥ బలవంతుడ నే జగముల౹ బలములతో జనకపిరభావమున మహా౹ బలు లజయించితి నెవ్వరి౹ బలమున నాడెదవు నాకు ప్రతివీరుడవై॥

వినరా హరిసుమతి అష్టదిక్కులగెల్చి వారలచేత పూజలు గైకొ న్నాను నీవు యెవ్వనిబలముచేత పల్కుచున్నావు చెప్పరా హరిసుమతీ॥

ప్రహ్లాదునివచనము-కందార్ధము-దరువు-

కులశైలములకు సాగర౹ ములకున్ సప్తతాదిలోకములకున్ బలవం౹ తు లకున్ ధాత్రినిజూడగ౹ బలహీనులకెల్ల దెలియ బలమెవ్వడు౹ నాకు నీకు బలమె నీతోడు౹ యిలకు సన్నికాలములకు౹ నైదుభూతములకు సర్వ౹ ప్రాణులకునం తటకెల్ల బలమెవ్వాడు॥

క॥ బలయుతులకు దుర్బలులకు ౹ బలమెవ్వడు నీకు నాకు బ్రహ్మాదుల కున్౹ బలమెవ్వడు ప్రాణులకున్౹ బలమెవ్వండట్టి విభుని బలమసురేంద్రా॥

వినవయ్యా దానవేంద్రా నీకున్ను నాకున్ను సకల చరాచరంబులకు న్ను శ్రీమన్నారాయణమూర్తే బలమయ్యా దానవేంద్రా॥

దరువు-రూపకతాళము-

హి॥ చాలబలవంతుడంటివి౹ ఓరి ప్రహ్లాదా౹ నేనువాని నేనువంటివి పదునాలుగులోకములను ౹ వారి యెదురెవ్వరున్నారునాకు ౹ అష్టదిక్పతు లనుగొట్టితి౹ వారి౹ నిష్టవరులచెయ్యి పట్టితి ॥ చాలబలవంతుడంటివి వారి౹ ప్ర॥ యేలనిట్టిమాటలాడేవు౹ పాలవార్ధిశాయి శ్రీహరివారి దానవేంద్రా పా లించిబ్రోచు నెవ్వడు॥

హి॥ బ్రోచునంటివి వాడు ముందుగా౹ వారి౹ ప్రహ్లాదా నిలచినన్ను టకోపచూచు గా ॥ ప్ర॥ చూచి నిన్నుయేమిజేసునో ౹ దానవేంద్రా రాచకార్యమేల జేసేవు॥ హి॥ రాచకార్యములను నన్ను౹ ఓరి ప్రహ్లాదా౹ రయముగా చెప్పరా దేవా॥ ప్ర॥

శాంచె వేళభక్తవరదుడు। ఓదానవేంద్రా। కరుణమీరవచ్చుచూడు॥ హి॥ జూడు
మనినాతోడబలేరా వు। ఓరిప్రహ్లాదా। వేడుకలర నెచటనుందురా॥ ప్ర॥ వేడుకలర
చరాచరముల ఓదానవేంద్రా। వెలసినట్టివిష్ణు దేవుడు॥ హి॥ దేవుడనేవాడు యె
వడు। వోరిప్రహ్లాదా। నేడువానిసంహారింతు॥ ప్ర॥ సంహారించెదనిబలెరా వు। వో
దానవేంద్రా। వెలసినట్టివిష్ణుదేవుడు॥ హి॥ ఖగగిరీశు డెక్కడంటివివోరిప్రహ్లా
దా గెలిచిచూపించుగోరుకొంటివి॥ ౧౩॥

క॥ యెక్కడగలడే కీచాసె వెక్కటివతిరించునట్టిజాడలవచ్చున్। జ
క్కడహరినిన్నువిష్ణుని। పెక్కులుకోపవతెల్పవాసిభృత్యునిసగిరన్॥

వినరా ఓరీ మూఢుడయిన కుమారా విష్ణువు ఎక్కడున్నా డంటివి-
వాడు యెందు వున్నాడో చూపరా చూపలెకపోతె వాణ్ని నిన్ను నిజంగా
చెదవు చెప్పవోరి కుమారా॥

ప్రహ్లాదుని వచనము - కందార్థదరువు-

క॥ యెందుకు పూర్వయెంటటా। యెందుంటకునంకారణంబులేదేలనుమన్। ఇ
దీవరదళనయనుం। యెందునువెదక గోలయుందేకలడు। యెందునుంవాడలం
చేయున్నాడు॥ యెందుంగజగముబబొజ్జలోనిడుకొని సాంభారితుడయిసంచే
హామేలనేడిం దేకలడు॥

వినవయ్యా దానవేంద్రా శ్రీమన్నారాయణమూర్తి యెక్కడప్రదేశం
బునగలిగియొక్కప్రదేశంబునలేకవున్నాడే చెప్పుదానవేంద్రా॥

హిరణ్యకశిపుని వచనము - కందార్థదరువు-

క॥ కలడంటివిశరనిధులన్। కలడంటివిగాలిశిఖినిఘనగిరులందున్। కలడం
టివిప్రేణకంబున। కలడంటివియెందువాడు కలడో చెప్పరా। నల్లయితేసీగలు
కుమాప్పరాచలమున వాళ్ళశైలబిలముల వెదకి అలసటచెందితి యుభ్భకావా॥
యెందుకలడో చెప్పరా॥

వినరావోరికుమారా విష్ణువుకొంత శైలబిలములు ... కలసట
చెందినాను ... డో చెప్పు ... రా॥

ప్రహ్లాదుని వచనము - సీసపద్యం-

సీ॥ వెకకలగనేను ... ... హాసమురారి - ఇనజ
వశాత్తుండన్నై ... ... వవాక్యు
డు శ్రీ ... ... కలిసి ... యో
గిగణము ... ... శ్రీవర ... ... వరహ్యా
లేపకమునున్ ... ... మహాపురా॥

మ॥ కలఁడంభోదకలంబు గాంగికి గలఁడాకాశంబు సంగుంభినిన్। కలఁడగ్నిం దిశలం బగల్లని శలన్ ఖద్యోత చంద్రాత్ములన్। గలఁడోంకారమునం ద్రిమూర్తుల త్రిలింగవ్యక్తులందంతటన్ గలఁడీశుండు గలండు తండ్రి వెదకంగా నేల నీ వాడెడన్॥

వినవయ్యా దానవేంద్రా శ్రీమన్నారాయణమూర్తి అణురేణుతృణకాష్ఠాదులయందున్నవున్నాడు వాకప్రదేశంబునుండి వాకప్రదేశంబున లేకవున్నాఁడా ఘుండ పేటం జేయున్నాడయ్యా దానవేంద్రా॥

హిరణ్యకశిపునివచనము- ద్విపద-

వినరోరిడింభక వినరోరిముగ్ధ వినరకులద్రోహి వినరనీగాత్ర - వినరోరి దుర్మతి వినరోరి చపల వినరోరి దుర్భాషి వినరోరి అబల- నవీరయీస్తంభమున నున్నాడో లేడో ఘనముగ బలుకుమి నాతోను గానకోని యిందు చూపకున్నా నీశిగము గ్రుంతు వనిబూని చెల్పక భయముగలిగినతోను వినరా యీస్తంభమున నున్నాడో లేడో ఘనముగ బలుకవా తోను-

క॥ డింభక సర్వస్థలముల నంభోరుహనేత్రుండుండునని చుమిగుల సంరంభంబున పలికితివి। స్తంభంబున చూపగలవె చక్రిం గ్రికన్॥

వినరా వోరి డింభకా విష్ణువు సర్వ చరాచరంబులను న్నాడని చెప్పితివి యీస్తంభంబున లేకున్నాడేమిరా డింభకా లేనట్లయితే వాణ్ణి నిన్ను నిజాంచేసుచూస్తారా గాడిదా॥ ప్రహ్లాదునివచనము-

క॥ ఇందుగలఁడందు లేడని। సందేహము వలదు చక్రి సర్వోపగతుం। డెందెందు వెదకి చూచిన నందందే కలడు దానవాగ్రణి వింటే॥

వినవయ్యా దానవేంద్రా శ్రీమన్నారాయణమూర్తిని సమస్త పిపీలికాది బ్రహ్మపర్యంతము నిండి సర్వాంతర్యామియై యున్నాడు యీ స్తంభంబునయందే దివ్యముగా యున్నాడు చూడవయ్యా దానవేంద్రా॥

హిరణ్యకశిపుని వచనము-

నిజంగా యున్నాడేరా డింభకా॥ ప్రహ్లాదునివచనము-

నిజంగా యున్నాడయ్యా దానవేంద్రా దర్వు-ఆదితాళము-

చిన్నవాడను నేను శ్రీనివాసా - నన్ను రక్షించి మొక్కితిని శ్రీనివాసా॥ చిన్న వాడను నేను శ్రీనివాసా ఎన్నెన్ని విధముల శ్రీనివాసా॥ చి॥ నిన్నే నమ్మితి నారాయణ నా- నెనరున్న నన్ను గనుమా శ్రీ॥ చి॥ సన్నుతించి మొక్కితి నిత్య శ్రీనివాసా ప్రసన్నముగ కావవయ్యా॥ శ్రీ। చి॥ శేషాద్రిగిరీశవాసాయన్న రక్షక శ్రీనివాసా॥ చి॥

శా ॥ అంభోజాసనుఁడాదిగాఁగతృణపర్యంతంబువిశ్వాత్ముఁడే! సంభావం
బునఁనుండుఁబో ద్విజవిప్రుల స్తంభంబునందుండఁడే, స్తంభాంతర్గతుఁడయ్యెనుం
డుటకు నేసందేహముఁ లేదుని । దంభత్వంబున నేఁడు గానఁబడు ప్రత్యక్షస్వ
రూపంబునన్॥

హిరణ్యకశిపుని వచనము.

మ॥ వినరా డింభక హాధచిత్తగిరి మావిష్ణుండు విఖ్యాతుఁ డెం। తనిభా
షించెదవైననిందుఁగలఁడే యెంచుస్మదోద్రేకినై । దనుజేంద్రుండరచేత వ్రేసె
డుము హాదగ్రప్రభాస్తంభముల్ । జనదృగ్భీషణదంభము ల్కరిఘ్రజనస్సంరం
భముల్ స్తంభముల్॥

వినరా హరిడింభకా - యీసమయంబుననీ స్తంభంబునచూపరా హరి

ప్రహ్లాదుని వచనము.

యీ స్తంభమందె యున్నాఁడయ్యా దానవేంద్రా!

అని హిరణ్యకశిపుండు దనగదచేత నా స్తంభంబు ఖండించిన నాస
మయంబున శ్రీనృసింహదేవుండుద్భవంబయ్యె నెట్టులనిన-



స్తంభంబుననుండి శ్రీనృసింహదేవుఁ డుద్భవించుట.

ఇట్లు దానవేంద్రుండు పరిగృహ్యమాణవైరుండును వైరానుబంధజాజ్వల్యమాన రోషానలుండును రోషానలజంఘన్యమాన విజ్ఞానవినయుండును వినయగాంభీర్యధైర్య జేగీయమానహృదయుండును హృదయచాంచల్యమానతామసుండును తామసగుణచక్రమ్యమాణ స్థైర్యుండునునై విస్రంభంబున హుంకరించి వాలుఁదిగిచి గదిఁబూని పటుభుజాభ్రమణనికరకనకమణిమయ కేంకారశబ్దపూర్వకంబుగా గిర్గిర్ధిదంతభేదనపాటవ ప్రశస్త స్తంభకుహ స్తంబున సభామంటప స్తంభంబు వ్రేసి వ్రేటుతోడ నదశదిశలు మిణుగురులు చెదరి జిగిలపడి భంబజ్వలమానం బగునామహాస్తంభంబువలన ప్రళయవేళాసంభూతప్రసరరంధ్రబంధురసమీర సంఘటితదోధూయమాన మహాబలాహకవర్గనిర్గతనిబిడస్ఫురద్దుస్సహనిర్ఘాత సంఘర్షణనిర్ఘోషంబులయిన ఛటఛటస్ఫుటస్ఫుటధ్వని ప్రముఖభయంకరారావపుంజంబులు జాజ్వల్యమానంబులై మొగసి యాకాశకుహరాంతరాళంబు నిరవకాశంబు జేసిని దిగ్దంతిజాలక దోధూయమానహృదయంబులయి శరవశంబులైన పితామహమహేంద్ర వరుణవాయుశిఖిప్రముఖ చరాచరజంతుజాలంబులతోడ బ్రహ్మాండకటాహంబు పగిలి పరిస్ఫోటితంబుగా ప్రఫుల్లపద్మయుగళ సంకాశభాసురనేత్రచాప॥

హలకులిశజలచరరేఖాంకిత చారుచరణతలుండును. చరణచంక్రమణఘనవిన
మితవిశ్వ విశ్వంభరాభారధౌరేయదిక్కుంభికుంభిన సకుంభినీధరకమఠకు
లశేఖరుండును దుగ్ధజలజాతశుండాలశుండాదండమండిత ప్రకాండప్రచండ
భుజోరుస్తంభయుగళుండును - ఘణఘణాయమానకింకిణీగణముఖరితమేఖ
లావలయావలయిత పీతాంబరశోభిత కటిప్రదేశుండును నిజజఠరనిమ్నగావ
తరణావర్తజాల కమలాకరగంభీర నాభివివరుండును ముష్టిపరిమేయవినుతతను
తరస్నిగ్ధమధ్యుండును కులాచలసానుభాగసదృశ కర్కశవిశాలవక్షుండును
జంభదనుజభటదైత్యలతికాల విత్రాయమాన రత్నరాజవక్షోభాగవిశంక
టత్వేత విలేఖితచుంచులాంగలాయమాన ప్రజ్వలనజ్వాలాయమాన శర
ణాగతనయనచకోర చంద్రరేఖాయమాన వజ్రాయుధప్రతిమాభాసమాన
నిశాతఖరతరనఖరుండును శంఖచక్రగదాకుంతతోమరప్రముఖనానాయుధ
మహితమహోత్తుంగ మహీధరశృంగసన్నిభవీరసాగరవేలాయమానమా
నవిరాజమాననిరర్గళానేకశతభుజాగళుండును. మంజుమంజీరమణిప్రభా
జరంజిత మంజుహార కేయూరకంకణ కిరీటమకర కుండలాదిభూషణభూ
షితుండును త్రివళీయుత శిఖరిశిఖరాభ పరిణద్ధబంధుర కంధరుండును ప్ర
కంపనకంపిత పారిజాత పాదపపల్లవ ప్రతిభాసకోనావేశ సంచలితాధ
రుండును శరత్కాల మేఘజాల మధ్యమ ధగద్ధగాయమానతటిల్లతాయ
మాన దేదీప్యమాన దంష్ట్రాంకురుండును కల్పాంతకాలసకల భువనగ్రసన
విలసన విజృంభమాన సప్తజిహ్వజిహ్వాతులిత తరళతరాయమాన విభ్రా
జమానజిహ్వుండును. మేరుమందర మహాగుహాంతరాళ విస్తారవిపుల వక్త్ర
నాసికావివరుండును నాసికావివర నిస్సరనిబిడ నిశ్వాసనికరసంఘట్టనసం
[illegible]త సంతప్యమానసప్తసాగరుండును పూర్వపర్వత విద్యోతమానఖ
[illegible]మండల సదృశసముంచిత లోచనుండును లోచనాంచల సముత్తిర్య
మాణ విలోలకీలాభీల స్ఫులింగవితాన రోరుధ్యమాన తారకాగ్రహామం
డలుండును శక్రచాప సమానరోచగ్ర మహాభ్రూలతాబంధ బంధురభయంక
రవదనుండును ఘనతరగండశైల తుల్యకమనీయ గండభాగుండును - సం
ధ్యారాగ రక్తధారాధర మాలికాప్రతిమ మహాభ్రంకషతంతన్యమానగొ
పటుతర సటాచ్ఛటుండును సటాజాల సంచలనసంజాత వాతడోలాయ
మాన వైమానిక విమానుండును నిష్కంపిత శంఖవర్ణ మహోర్ధ్వక
ర్ణుండును మంథదండాయమాన మందరసుందరాధర పరిభ్రమణవేగ
సముత్పద్యమాన పీయూషమండల మండితసుధారాశికల్లోల శిఖరాకారభాసుర

కేసరుండును పర్వఖర్వ శిశిరకిరణమయూఖ గౌరతనూరుహుండును నిజ గర్జన నినాదనిర్గళితకుముదసుప్రతీక వామన సైరావణ సార్వభౌమప్రము ఖదిగిభ కర్ణకుహరకోటరుండును ధవళధరాధర దీర్ఘాయుధరవలోకన భయద దేహుండును. ... సమీచద్యుమాన పరిపంథియాతుధాననికు రుంబగర్వాంధకారుండును - ప్రహ్లాదహిరణ్యకశిప్వోః పరంజనభంజననిమిత్తాం తరంగ బహిరంగ జగీషాకరుణావీరరససంయుతుండును - మహాప్ర భావుండునునయిన నృసింహస్వరూపుండావిర్భవించినంగనుంగొని॥

కం॥ నరమూర్తిగాదు కేవల। హరిమూర్తియుగాదు మానవాకారము కే। హరియాకారమునున్నది। హరిమాయరచితమగుచు ధాత్రిజమౌజాడన్

వ॥ అని పలుకుచు హిరణ్యకశిపుండు పలుకుట్లు నా॥

హిరణ్యకశిపునివచనము-దరువు-అటతాళము-

ఏంతో కారణ్యమాయె- యేమి తెలియరాదాయె- వింతవింతలాయె యిదియేమో మాయ॥ ఏం॥ ౧॥ బాలుని పలుకుల బద్ధములాయెనటే- వాలా యముగ వచ్చెదిన్నాళ్లు హెచ్చి॥ ఏం॥ ౨॥ మునుపు నరహరిచేత నృసింహుడై దశకం ఠగ-పందనైవరము నేబడయక వాతి॥ ఏం॥ ౩॥ సురులనాకులఖేచరులును బాగడగ-గరుడాద్రిపైని గెల్వక మమ్ము ఏటులనో॥ ఏం॥ ౪॥

వ॥ అని పలుకు నవసరంబున॥

దరువు జంపె-నాటకము-

వెడలె నృసింహుడు వేటకు మీర - కడు దుష్టమైన హేమకశిపుని జంప-క రమున శంఖచక్రాదిదివ్యాయుధములు - మెరుగడ బంధరియించి ఇంపుమీరగను॥ వెడ॥ ౧॥ పరిమళాదరుగంధభరితపక్షమున మణి - సరములు శోభిల సాహసంబులం న॥ వెడ॥ ౨॥ చండాంశు కాంతిమించిన నేత్రములకును-మండితంబుగ డ్రంబు మెరయ॥ వెడ॥ ౩॥ గండశైలములందు గల బిలంబుల కణి-దంష్ట్ర తతితో జనవుడు॥ వెడ॥ ౪॥ జంభారిచేతఘనదంభోళికరణి-విజృంభంబులె నఖ శ్రేయుశోభిల్ల॥ వెడ॥ ౫॥ కుంభినీస్థలినిఖగకులపర్వతముమీద- డంభకు నిరక్షించ స్తంభంబునందు॥ వెడలె॥ ౬॥

వ॥ అట్టిమోదస్రీశీ నృసింహులింగనుంగొని హిరణ్యకశిపుండిట్లనియె

ద్విపద-నాట రాగము-

ఏమి రామాధవానిన్నాళ్లనీవు - భూమిలో నెవరికి పొడచూపరాక ఏంది దాగుంటివి యీపొద్దు లాతు - పొంచుగాక పలుకింపుగనూడగలిగె నీ బాహుబలిమియు నీప్రతాపంబు - నీబలపుష్టియు నీశౌర్యపటిమ - దీవింపరణ

మందుజెలియగావలయు - చాపవై జలధిలోజరియించియవల - కమఠమై గిరి మోచికడపటనీవు - యమరారియగుహిరణ్యాక్షునితోడ - జగడంబుసేయఁగ నెవ్వరులేక-ముగ్ధవై పాతాళమునపందివగుచు - నాముద్ధతంమునినణచితివి వు-వేమరునినుజంపవెదకితిసకల - భూములగిరులనువురవరంబులను - సోమ సూర్యుల కాంతిసోకునందాక - కనుపడకుంటివిఘనముగానిపుడు- కనుపించి నందునకడువేడుకమ్యో- రణముసేయగవేగరంమురాకున్న - కరిగినీవునుబావ గదతోనుపైతు॥ ❋

ప్రహ్లాదునివచనము.

వ ॥ అసిననృసింహుం డాగ్రహంబున హిరణ్యకశిపునిపైఁగవిసిన ప్రహ్లాదుండిట్లనియె॥

దరువు - ఆదితాళము - కాపిరాగము.

నరహరిసేవించరయ్యా ఓజనులారా - కలుషాంధకారార్కమూర్తి యన శ్రీమన్నరహరినిసేవించరయ్యా ॥ ౧ ॥ ఇందిరాదేవిమనోహరుడువాశా యణుడు - యిందీవరదళనీయనుడు - సుందరభరితానందమైన నవమందహాస పూర్ణేందునననుడగు ॥ న ॥ ౨ ॥ వారిజాసనునికన్నతండ్రి - మధుసూద నునివారి జాంఘ్రిబజూడ - వారిజోదరుండువరగుణశీలుడు - కోరినవర ములు కోరమనియిచ్చె ॥ నర ॥ ౩ ॥ గరుడగిరీశుడైనవాడు - శ్రీనివాసుడు- పరమభక్తాళిపోషణుడు - కరుణాంబుధి శ్రీకరచరితుడు - సంకష్టదుశుభ కరములనిచ్చె॥నర॥౪॥ ❋

వ॥ అయ్యవసరంబున నృసింహదేవుండు॥ ❋

శా॥ చించుఁ హృత్కమలంబుశోణితము వర్షించుఁ ధరామండలిఁ।
డ్రెంచుఁ గర్కశనాశికావళుల ఛేదించున్మహావక్షముఁ। దుంచున్మాంసము
సూక్ష్మఖండములుగా దుష్టాసురుఁ వ్రచ్చి। దర్పించుఁ బ్రేవులుకంఠమాలికలు
గల్పించుఁ నఖోద్భాసిరై॥ ❋

సీ॥ వక్షఃకవాటంబు వ్రక్కలుసేయుచో ఘనకుదారంబుల కరణిసొ
ప్పు। గంభీరహృదయపంకజము భేదించుచో కుద్దాలముల భంగికొమరుమిగు
లు। దనుజవితానంబు దగిలిఖండించుచో పట్టువిత్రంబులపగిది మెరయు। జఠర
పిశితాలాంత్రజాలంబు ద్రెంచుచో క్రకచసంఘంబులకరణిజూపు। నంకగతుడై
న దైత్యునివాగ్రహమున। శస్త్రశతముల నోంపక సంహరించి। యమరెనరసిం
హునఖరంబులతిపవిత్ర। సమఖరంబులై యుండె[illegible]గెణ్యా॥ ❋

సీ॥ పంచాననోద్ధూతపావకజ్వాలలుభూనభోంతరమెల్లఁబూరితముగ। దంష్ట్రాంకురాభీల ధగధగాయితదీప్తిసురేంద్రనేత్రములంధములుగ। ఘంటకసన్నిభోత్కరకేసరాహతి నభ్రసంఘముభిన్నమైచలింప। ప్రళయాభ్రజంబాల ప్రతిమభాస్వరములై ఖరనఖరోచులుగ్రమ్ముదేర। సడలుఘూర్ణిల్లించిగర్జించిసంభ్రమించి। దృష్టిసారించిబాహులుబంధించికెరలి। జిహ్వయాడించిఘీంకరించిచేతనొడిసి। పట్టెనరసింహుఁడాదితిపట్టెనధిపా॥ ❋

వ॥ ఇవ్విధంబున నృసింహదేవుండు హిరణ్యకశ్యపుని సంహరించిరక్తంబుగ్రోలి ప్రళయకాలభానుండునుంబోలె దేదీప్యమానుండై సింహాసనాసీనుండయ్యె- నప్పుడు బ్రహ్మేంద్రాదియమరులెల్ల నచ్చటికేవచ్చి యీమహాదేవునిశిక్షింపనుపాయను వెరచ భయంబునొందుచుండిరంత శ్రీరమాదేవి యేతెంచె నేటువలెను॥ ❋

త్రిపుట - తాళము.

కడముదంబున హేమసరములు మెడను తడబడకట్టినిజడబల్ కడగినాట్యములాడవచ్చెను కమలాయంతక॥ ❋

వ॥ ఇట్లు యిందిరాదేవి యేతెంచినంగాంచి యమరులెల్ల నామహాదేవితోనిట్లనిరి॥

దేవతావచనము.

క॥ హరికింబట్టపుదేవివి। హరిసేవానిపుణమతివిహరిసతివిసదా। హరిరతివినీవుసనినర। హరిరోషముడింపవంమహావరమధ్యా॥ ❋

వ॥ అనిన నారమాదేవియిట్లనియె॥ ❋

శ్రీమహాలక్ష్మీదేవివచనము.

సీ॥ ప్రళయార్కబింబంబుపగిదినున్నదిగాని నెంమోముపూర్ణేందునిభముగాదు। శిఖిశిఖాసంఘంబుచెలువుజూపెడుగాని చూడ్కిప్రసాదభాసురముగాదు। వీరరౌద్రాద్భుతవేషమొప్పెడుగాని భూరికృపారసస్ఫూర్తిగాదు। భయదదంష్ట్రాంకురప్రభలుగప్పెడుగాని దరహాసితాంబుజాతంబుగాదు। కఠినతరనరసింహాగ్రహముగాని। గామినీజనసుభాగ్రహముగాదు। విన్నదియుగాదుతొల్లినేవిన్నవాని। కన్నదియుగాదుభీషణాకారమనుచు॥

వ॥ అనిన హిరణ్యగర్భుండు ప్రహ్లాదునకిట్లనియె॥ ❋

బ్రహ్మదేవునివచనము.

క॥ తీండ్రమగురోషమునమీ। తండ్రినిమిత్తంబుచక్రిదారుణమూర్తింజెంద్రమునమనసుమెల్లం తండ్రీకీతలునిజేసివయనేయగదె॥ ❋

వ॥ అనిన ప్రహ్లాదుండు ముకుళితకరకమలుండయి నృసింహదేవు నినిట్లనిస్తుతియించె॥ *

చూర్ణిక॥ శ్రీరుక్మిమలజాతకైలాసవాస పురుహూతాదిసుపర్వమణిగణగరుడగంధర్వసిద్ధసాధ్యసందోహపరివారం - ఝుణఝుణాత్కారం మంజుమంజీర ముఖరితమృదులపాదారవిందయుగళం - ఝుణఝుణాయమానమణిమేఖలావలయితగాంగేయరుచిరచేల విభ్రాజమానకటిప్రదేశం - కంకణకరారవింద క్రేంకారశబ్దపూరితదశదిశాభ్యంతరం- నానావిధరత్నభూషణభూషితాంగం - నూతననీలజీమూతవర్ణం - రాకాసుధాకరపరిపూర్ణద్విజరాజమండల పదమానసుందరస్మేరాననం - పరిమళయుతమృగమదతిలకం - సద్భక్తనికరాశ్రిత సంతానతరుమూల శ్రీమద్గరుడాచలపాలం సంతతంచింతయామి॥ *

మ॥ ఖరదంష్ట్రాభృకుటీసటీనఖమును గ్రీధ్వానముగ్రరక్తకే । సరయుగ్దీర్ఘతరాంత్రమాలికయుభాస్వన్నేత్రముసై నినీ । నరసింహాకృతి చూచినే వెరవపూర్ణకూరిమైనట్టిదు । ర్భరసంసారదవాగ్నికిన్ వెరతునపాదాశ్రయున్ జేయవె॥ *

వ॥ అనిననృసింహదేవుడా నందంబునొందియిట్లనియె॥

శా॥ సంతోషించితినీచరిత్రమునకున్ సద్భద్రయోగాగనీ । యంతర్యాచితలాభమెల్లఁగనుణాయత్తుండనై యిచ్చెదన్ । చింతంజెందకుభక్తకామదుఁడ నేసిద్ధంబుములోకున్యుడన్ । జంతుశ్రేణికినన్నుఁజూచినపునర్జన్మంబులేదర్వ ॥

వ॥ అనినవినిసంతోషించి ప్రహ్లాదుండిట్లనియె॥ *

ద్విపద ॥ శ్రీరమణీలోలశృంగారమాల-కారుణ్యరసపూరకలుషవిదూర - నీరజాసననుతనిరుపమచరిత - నారదమునివంద్యనయగుణసాంద్ర - భక్తవత్సలనిన్నుఁబ్రస్తుతిజేయ - శక్తిచాలదునాకుశాశ్వతంబుగను- మోక్షమానందమునిచ్చిముదమునబ్రోవు మీక్షితిసుఖములనేనొల్లనేవ - దేవజగన్నాథదేవేంద్రవంద్య - పావనగరుడాద్రిపాలశ్రీలోల॥

వ॥ అనిస్తుతియించినప్రీతుండై నృసింహదేవుండిట్లనియె॥

జంపె॥ కోరసంమోక్షపదని - ఓప్రహ్లాదచేకోర మోక్షపదని॥


సురటిరాగము.

మంగళాకారభుజంగశయన - నక్రభంగరిహంగతురంగ ... మంగళంమంగళమ్॥ ఇదిరాహ్లాదయయారక్షా... ళిందా - పురం...

సనందాహరే - కుందరదనపూర్ణేందువదన ముచుకుంద పాలముకుందా గోవిందా ॥ ౨ ॥ నిక్కముగానీ వేదికక్కని ప్రహ్లాదు డెకుడ్రీవగా బల్కగ్రక్కున్న - రక్కసునిజంపిరయమునబాలునిమక్కువబో్రిచినచక్కనిసామి॥ మం ॥ సురలకుసంతోషకరముగాను నరహరిరూపుధరియించిహర్షమున - ధర్మలోవరకీర్తిబరగుసుందరమయినగరుడాద్రిమందిరాకంబుకంధరా ॥ మంగళమంగళం॥ నరహరినీకుమంగళంమంగళం॥

శ్లో ॥ మంగళంకోసలేంద్రాయమహనీయ్యగుణాత్మనే। చక్రవర్తి తనూజాయశార్వభౌమాయమంగళం॥

ద్విపద॥ అనియిల్లు శ్రీగరుడాద్రీశుడయిన - ఘననృసింహుని పేరమాన్యసీయమును - వరకీర్తిగలనందవరకులోద్భవుడు-గురుతరకుత్ససగోత్రసంభవుడు - వనరైనబొడిచర్లవంశశేఖరుడు - హనుమంతరాయనికతివన్యమైమేయు - నసువైనలక్ష్మాంబకగ్రసూనుండు - మనముసంతోషమగ్న వైష్ణవులకానందముగనుప్రహ్లాదచరిత్ర - గానరూపంబుగగాంచెనట్టి - యీకథజదివినయీప్సితార్థములు - చేకొను వేడ్కతో జెంగివాసినను - జనులకెల్లనుమహాసంతోషముగను- ఘనమైనముక్తియుకామితార్థంబు-బహుసంపదలనిచ్చిపాలించునెపుడు - నృహరిశ్రీగరుడాద్రినిలయుండు వేడ్క॥



ప్రహ్లాదనాటకము.

సంపూర్ణము.